


కీర్తనలు

భక్తి,జ్ఞాన భజనలు,పాటలు

హంసధ్వని - లలిత గీతాలు





సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్చీవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్చీవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120034565

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

హంసధ్వని

(లలిత గీతాలు)



దుర్గాప్రసాద్

వినయ వాక్యము

'హంసధ్వని'యను నీ లలితగీతాల పుస్తకమును 46వ పూజా పుష్పముగా ఆంధ్ర సాహితీ సరస్వతీ శ్రీచరణార విందములకు భక్తి పూర్వకముగా సమర్పించుకొనుచున్నాను.

ఉపాధ్యాయ వృత్తిని నిర్వహించుకొనుచు అప్పు డప్పుడు వ్రాసికొనినవి యీ గీతములు. మధుర భక్తిని మనో హరముగా వ్రాసికొనిన మహాభక్తురాలు మీరాబాయి, శ్రీ గోదాదేవి, విశ్వకవి రవీంద్రుడు, క్రీ.శే. దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రిగారు రచించిన మధుర గీతములే నా యీ లలిత గీతములకు ప్రేరణయని దెలుపవచ్చును.

శ్రీకృష్ణుని నాయకునిగా జేసికొని మధుర భక్తితో రచిం చిన యీగ్రంథమును శ్రీకృష్ణుని చరణారవిందములకే సమ ర్పణము గావించుకొనుచున్నాను.

ఇందు నాయకునిగా వర్ణింపబడిన శ్రీకృష్ణుడు మురళీ గానలోలుడేగాక పరబ్రహ్మ స్వరూపముగాను, ఇందలి గోపికా విరహము పరమేశ్వరుని యందు లీనమగుటకు వేదనా పూర్వక మైన జీవి ప్రార్థనగా భావింపవచ్చును.

ఇదివరలో ప్రచురించిన లలితగీతములను ప్రశంసించుచు పత్రికలు, ప్రముఖులు వ్రాసి యున్నారు. వారికి నా నమస్సు మాంజలులు.

ఈ హంసధ్వని ప్రచురణయందు నొక ప్రత్యేకతగలదు. ఒక సంవత్సరము క్రిందట విజయవాడలో ఒక ప్రమాదకర పరిస్థితి సంభవించినపుడు, మౌనదేవత సమీపమునకు జేరినపుడు, ఇంక జీవింపనని మనసుకు స్ఫురించినపుడు మరల కోలుకొని యీ గీతములను ప్రచురించుట జరిగినది. ఆ సమయమున గలిగిన మనోవేదనే యీ హంస గీతికలు.

ఈ పుస్తకములోనే 'నీవు కావాలి' అను గీతికాభాగం వేదనా పూర్వకమైన కృష్ణ భక్తి గీతములు రవిబాబు గీతాంజలిలోని కొన్ని గీతముల ఛాయలు నిందు స్ఫురింపవచ్చును.

ఇందు మొత్తం 108 గీతములు గలవు. గీతములు సాధ్యమైనంత వరకు బాడుకొనుటకు వీలుగా, సామాన్యమైన భాషలో లలిత పదములతో గూర్చబడినవి.

మృత్యు ముఖము నుండి తప్పించుకొని ఈ విధముగా అముద్రిత రచనలను ప్రచురించుట నా యదృష్టముగా భావించుకొనుచున్నాను. రస హృదయుల నే మాత్రము స్పందింపజేసినను ధన్యునిగా భావించుకొందును.

— రచయిత

మాతృ వందనము

ఓహో! నా జన్మభూమి! ఓహో! నా మాతృభూమి!
ఓహో! నా కన్నతల్లి! వందన మిదె ప్రియభారతి!
ఓహో! నా జన్మభూమి! ఓహో! నా మాతృభూమి!

సకలసస్య శ్రీనిలయిని! సాధుమార్గ శుభదాయిని!
సర్వలోక జనపూజిత! సామగాన సురభాషిణి!
సకలధర్మ సహజీవన సంస్కృతి విలసిత శోభిని!
పుణ్యకర్మ సువిరాజిత పూర్ణకళా తేజోమయి!

ఓహో! నా జన్మభూమి! ఓహో! నా మాతృభూమి!
ఓహో! నా కన్నతల్లి వందనమిదె! ప్రియభారతి!

గంగ యమున గోదావరి కావేరీ కృష్ణవేణి!
ఉన్నతహిమ గిరి శిఖరము లొప్పిన శుభ కల్యాణి!
అడుగడుగున పుణ్యభూము లమరు విమల సౌమ్యమూర్తి!
మధుర కావ్యగేయ శిల్ప మంజులతర శివగాయని!

ఓహో! నా జన్మభూమి! ఓహో! నా మాతృభూమి!
ఓహో! నా కన్నతల్లి ! వందనమిదె! ప్రియభారతి!

సత్యము శివ సుందరములు సర్వదిశలు విలసిల్లిన
ఈ సుందర కర్మభూమి! ఈ పవిత్ర దివ్యధాత్రి!
నీ స్వరూప విలసనమే! నీ యనంత దర్శనమే!
అమ్మా! నీ యాశీస్సులు నలతి వేడుచుంటి నమ్మ!

ఓహో! నా జన్మభూమి! ఓహో! నా మాతృభూమి!
ఓహో! నా కన్నతల్లి! వందనమిదె ప్రియభారతి!
ఓహో! నా జన్మభూమి ఓహో! నా మాతృభూమి!

దేవతా వందనము

వాణీ! వీణాపాణీ! వందిత జన సకలలోక!
కామిత విద్యాప్రసన్న! కల్యాణీ! శుభదాయిని!
వాణీ! వీణాపాణీ! వందిత జన సకలలోక!

యోగివంద్య జ్ఞానజ్యోతి! సారస్వత స్వాదురూప!
మృదుపద సుందరభావన! కవికులజన వరదాయిని!
విశ్వరూప! విమలచరిత! అక్షరరూపిణి భారతి!
లలిత లలిత పదశోభిని! లాలిత సుందర భాషిణి!

ఉదయసంధ్య అరుణారుణ రేఖాంకిత సదయనేత్రి
కరుణామయి! కావ్యగేయ గాన కళా సుప్రసన్న!
అజ రుద్రాచ్యుత పూజిత! ఆదిరూప! సుఖదాయిని!
బుధసేవిత! ధవళవర్ణ! భూరికృపానంద లహరి!

లలితకళానందమూర్తి విలసితచైతన్యమూర్తి!
మానవ విజ్ఞానభాండ మధుర సుధా కలశహస్త!
శివరూపిణి! ప్రణవనాద! తేజోమయి! దీపరేఖ!
అఖిల జీవకోటి హృదయ! ఆనందిని! శ్రీదుర్గా!

వాణీ! వీణాపాణీ! వందిత జన సకలలోక!
కామిత విద్యాప్రసన్న! కల్యాణీ! శుభదాయిని!
వాణీ! విణాపాణీ! వందిత జన సకలలోక!

కల్యాణి శ్రీదుర్గ !

కల్యాణి శ్రీదుర్గ! కరము వేడుచునుంటి
కనులార! నను జూచి కాచి రక్షింపూ!

ఆర్ద్ర భావముతోని యరసి కాపాడుమా!
తీయనీ పలుకిచ్చి తీరుగా దయతోని!


కల్యాణి శ్రీదుర్గ! కరము వేడుచునుంటి!
కనులార నను జూచి కాచి రక్షింపూ!

అడుగడుగు నందునను నమృత వాక్కుల నిచ్చి,
మధురాతి మధురమౌ మధుర భావములిచ్చి!
సంగీత సాహిత్య సరసమౌ గీతికల
నా నోట బలికింపు నవ్యసుందరములను!

కొండ కోనలయందు కోకిలలు బాడినటు!
సెలయేటి జాలులటు! జిరుగాలి తరగలటు!
ఉదయ సంధ్యలలోని కదిలేటి కాంతులటు!
నా గొంతు రాగాల నవ్యతల దొలికించు!

లలిత కళలను నిచ్చి లాలిత్యమును గూర్చు
విభుని వశబఱచుకొను విమలతను దయచేయి!
శ్రీ మురళి జేరుకొను శ్రీని దయజేయుమా!
పాటలో పాటనయి పల్లవిని యగునటుల!

కల్యాణి శ్రీదుర్గ! కరము వేడుచునుంటి!
కనులార! జూచి నను కాచి రక్షింపూ!



సమర్పణ

ఎన్ని మారులు పాడినా
వన్నె దరుగదు నీ పాటకు!

ఎన్ని మారులు విన్నా నీ మురళీ స్వనాలకు
వన్నె లేమీ తరుగవు గదా!

మఱచి పోవాలన్నా మాధవా!
మఱపురాదు నీ పేరు!

విడిచి పోవాలన్నా వీడిపోదు
విడివడని బంధ మిది యేనాటిదో!

తీయని నీ మురళీ పాట
తీపిదనం కురిపిస్తుం దెప్పుడూ!

నర్తన జేస్తుందెప్పుడూ నా యెదలో
నవ్య సుందరములను వెలువరిస్తూ!

అందుకే అర్పిస్తున్నా
ఆత్మార్పణమని !
ఆవేదనతో నా మధుర గీతాలను!
యుగయుగాల నాటి పీ మధుర పదాలు!
తరతరాల నాటి దీ హృదయా వేదన!

హంస ధ్వని
(లలిత గీతాలు)

ప్రణయ భక్తి మార్గములో
పయనించెడి దాసి నేను!
గమ్యమునకు జేర్చి నన్ను
కనికరింపవోయి కృష్ణ! ॥ప్రణయ॥

కోనలోని కోకిల వలె
కొసరి పలుకు నా నాదము!
నీ స్వరములయందు గలుపు
నిర్మలమై మాసిపోవ! ॥ప్రణయ॥

కన్నులందు కదలాడే
కమనీయపు నీ రూపున!
నిలిచిపోవ కలిసిపోవ
నీరజాక్ష కరుణింపుము! ॥ప్రణయ॥

మధుర వేదనల సెగలను
మసిలిపోవు నా హృదయము
చందనమై నీ పదముల
చిందునటుల దయ జూడుము! ॥ప్రణయ॥

భస్మమైన నా చితిపై
బంగారపు మురళి నుంచి
ఒక్కసారి నన్ను దలచి
మొలకవోయి కరుణాశ్రువు! ॥ప్రణయ॥

మఱచిపోదు నేమొ కృష్ణ!

మఱచిపోదు నేమొ కృష్ణ!
మధురమైన నీ నామము!

నిలిచిపోవు నేమొ నీదు
నిర్మలమగు మధుర గీతి!

మఱచిపోదు నేమొ కృష్ణ!
మధురమైన నీ నామము!

పూలతోట కొలనిలోని
పులకరించు కలువపూవు!
మంచు తెరల యందు మునిగి
మాయమగునొ యేమో మఱి! ॥మఱచి॥

చంద్రలేఖ వోలె వెలగు
అందమైన నా గీతము!
మబ్బుతెరల యందు చిక్కి
మాటుమణిగి పోవునేమొ! ॥మఱచి॥

నాలుకపై నాట్యమాడు
నవనీతా! నీ నామము!
చిఱుగిజ్జియ లదిరి చెదిరి
చెలగునేమొ! విలయ ఘోష! ॥మఱచి॥

అందమైన యీ ప్రశాంత
యరుణారుణ సంజలేఖ!
మాసిపోవు నేమొ యపుడు
మదిలోపలి మధుర గీతి! ॥మఱచి॥

మృత్యువనగ భయము లేదు!

మృత్యువనగ భయము లేదు!
మురళి నూదు చిన్నికృష్ణ!

వేదనలవి మాసిపోయి
వినిపించును శాంతిగీతి!

మృత్యువనగ భయములేదు!
మురళి నూదు చిన్నికృష్ణ! ॥భయము లేదు॥

నీకయి నే తపియించుచు
నిండారిన నా హృదయము!
మనసులోని తపన మాని
మాధుర్యము గోచరించు! ॥భయము లేదు॥

కంటినీరు మాయమగును!
కలత యలత దూరమగును!
విలపించుట తపియించుట
వికలమగుట యాగిపోవు! ॥భయము లేదు॥

మఱల జన్మ మెత్తుదు నే
మాధుర్యము నొలకబోతు!
ఏ పాత్రను ధరియింతునొ!
యే గీతము బాడుదునో! ॥భయము లేదు॥

చింతింపను కంపింపను
చిరవాసిని గద స్వామీ!
చిఱునవ్వును జిందుచు నే
చితి నెక్కెదు! భస్మమగుదు! ॥భయము లేదు॥

మరల జన్మ మెత్తిన నను!

మరల జన్మమెత్తిన నను
మరువలేను శ్రీకృష్ణా!

నా మనసున మురళితోని
నాట్యమాడవలె నోయీ!

మరల జన్మమెత్తిన నను
మరువలేను శ్రీకృష్ణా!

కర్మ బంధములను చిక్కి
గలగుచున్న గూడను నీ
మధురమైన రూపముతో
మరుగువ్వడకి నిలువ వలయు! ॥మ॥

నాలుకపయి నీ నామము
నాట్యమాడ వలయు నెపుడు!
కంఠమందు నీ గీతము
కదము త్రొక్కవలయు నెపుడు! ॥మ॥

నీ మురళిని వినుచు నేను
నిర్మలముగ మనసు నందు!
గోపికనయి మధురగీతి
కోమలముగ పాడవల ను! ॥మ॥

కోర్కెలేమి లేవు స్వామి!
కోమలమగు కాంతిరేఖ!
ప్రసరింపుము ప్రేమతోని
ప్రియమారగ చివరి కోర్కె! ॥మ॥

స్వాగత మిదె!

స్వాగత మిదె! శాంతిమాత!
సరగున జేర్పుము గౌగిలి!

చిరవేదన మాసిపోవ
చివురులెత్త నవజీవము!

స్వాగత మిదె! శాంతి మాత!
సరగున జేర్పుము గౌగిలి!

ప్రగతికి ముందగు ధ్వంసము
ప్రణయమునకు విరహజ్వాల!
ఆనందామృత హర్షము
నలరుట ముందగు దుఃఖము! ॥స్వాగత॥

నవ వసంత సృజనమునకు
నవ చివురుల యవతరణము!
శిశిరము కారణము కదా!
చింద క్రొత్త తరులతలూ! ॥స్వాగత॥

చంద్రలేఖ దర్శనమును
చారుజ్యోత్స్న విలసనమును!
అమవస నిశి నుండి గదా!
యవతరించు కాంతి నురుగు! ॥స్వాగత॥

వరామ్మా! శాంతిమాత!
రంగులలో నను గలుపుము!
క్రొత్త రూపు దాల్చజేసి
క్రొత్త పాట మఱల బాడ! ॥స్వాగత॥

తెలియునులే!

తెలియునులే ప్రియ జననీ!
ప్రీతి యెంతొ జీవులపై!

వేదనలను దొలగజేసి
విమల సుఖము నొసగెదవూ!

తెలియునులే ప్రియజననీ!
ప్రీతి యెంతో జీవులపై!

కంటినీరు తొలగజేసి
కరుణతోని కౌగలించి!
కన్నతల్లి వోలె వేగ
కాపాడే దాన వీవు! ॥తెలియునులే॥

ఎన్ని పాపములు జేసిన
ఎన్ని దురితముల నున్నా!
మాతృమూర్తి వోలె దయను
మదురముగా హత్తుకొనెదు! ॥తెలియునులే॥

చెడుజూడవు జీవులలో
చీదరించుకొనవు నుంత!
ఆదరింతువమ్మ నీవు
అపురూపపు ప్రేమ జూపి! ॥తెలియునులే॥

ఇంత దయను గల తల్లివి!
యిలవేలుపువమ్మ జగతి!
కంటికి కనబడక కరుణ
కనికరించు దేవతవూ! ॥తెలియునులే॥

కులమత భేదములు లేని

కులమత భేదములు లేని
కూరిమిగల తల్లి వీవె!

జీవకోటి కంతటికిని
దీవెన గద నీ హస్తము!

కులమత భేదములు లేని
కూరిమిగల తల్లి వీవె!

కొద్ది గొప్ప యను భేదము
గూర్పవు గద నీ మనసున!
సకల వేదనలను దీర్చు
సర్వేశ్వరి! శాంతి మాత! ॥కులమత॥

కన్నీటిని దుడిచి వేగ
కనికరించి తల్లి వోలె!
క్రొత్తబాట పయనించే
కోమల రూపము నిత్తువు! ॥కులమత॥

సృజనమునకు తల్లి వీవె!
చోద్యము గద! నీ రూపము!
ఆదరించుటే నీ పని!
అమ్మవు గద సృజనమునకు! ॥కులమత॥

అలసిన నా జీవితమును
నాదరిపంపుమో యమ్మరో!
ఎంతకాల మా కృష్ణుని
విరహములో మునిగియుందు! ॥కులమత॥

విశ్వవిభుని వేడి వేడి

విశ్వ విభుని వేడి వేడి
వెతలందితి నో యమ్మా!

కనికరించి కరుణింపడు
కారణమది యేమో కద!

విశ్వ విభుని వేడి వేడి
వెతలందితి నో యమ్మా!

పూజించితి పూల నెన్నొ
పున్నమి వ్రతముల జేసితి!
రాత్రులలో యెదురు చూచి
రవరవలను నే బొందితి! ॥విశ్వ॥

గీతములను నే బాడుచు
గిరులనెన్నొ చుట్టి చుట్టి!
కనులు నిలిపి యాకసమున
కరుణింపగ వేడితినీ! ॥విశ్వ॥

రాడుగదా! కనికరింప
రమ్యమురళి నాదముతో!
జేర్చుకొనడు తన యెదలో
చిర దాసిని గద యతనికి! ॥విశ్వ॥

బాధ నోర్చుకొనగ జాల
తగ్గుమనే యీ విరహము!
నీ వయినా వేగవచ్చి
నిలుపు కొనుము! శాంతి మాత! ॥విశ్వ॥

చుక్కల నే నెటుల జూతు?

చుక్కల నే నెటుల జూతు?
సురుచిరముగ మొగము నెత్తి?

చందమామ నెటుల జూతు?
చారు చంద్ర చంద్రికలను?

చుక్కల నే నెటుల జూతు?
సురుచిరముగ మొగము నెత్తి?

అల్లనాటి గోపిక నన
యెలరిజూచి పకపక నగి!
విభుని విడిచినా సతివని
పిలపిల హాస్యము జేసిరి! ||చుక్కల||

రాత్రి బవలు గూడ నాదు
రమ్య గీతికలను వినుచు!
ఏ పాపము జేసితొ? యని
యూసడించు కొనుచు నుండె! ||చుక్కల||

పుడమి నింగి చలిగాలులు!
పొలుపుగ నను జూచి నవ్వె!
మౌనముగా జూచుచుండె
మాధుర్యము లేక యింత! ||చుక్కల||

తరియింపగ లేను తల్లి!
బాధల నీ జగతి యందు!
కనులమూయ నిమ్ము నీదు
కమనీయపు వొడియందున! ||చుక్కల||

ఖరియింపగ లేను

ఖరియింపగలేను తల్లి!
బాధల నీ జగతి యందు!

అంగాంగము లదురుచుంటె
అలరుచుండె పెనుజీకటి!

ఖరియింపగలేను తల్లి!
బాధల నీ జగతియందు!

క్రొంజివురుల మెత్తదనము
కోమలమగు నా రూపము!
కనిపింపక మాయ మాయె!
కనుల జూచుజూచుచుండ! ॥ఖరియింపగ॥

గొంతులోని మధురగీతి
క్రొత్త దనము మాసిపోయె!
కాలి గజ్జెలన్ని పగిలి
గవ్వలన్ని చెదిరిపోయె! ॥ఖరియింపగ॥

సుందర జీవనమునందు
సురుచిర స్వప్నములు మాసె!
పెనుజీకటి యావరించి
పీడకలగ జీవముండె! ॥ఖరియింపగ॥

గమ్య మేదొ! గమన మెటకొ!
కను జూపుకు దూరమాయె!
అమ్మా! యిక నీవే గతి!
యాశలేదు! విభునిపైని! ॥ఖరియింపగ॥

హంస ధ్వని

అమ్మా! ని న్నెటు జూతును?

అమ్మా! ని న్నెటు జూతును?
అలిగి యీసడింతు వేమొ?

పతి విడిచిన సతివని నను
పలు మాటల ననెద వేమొ?

అమ్మా! ని న్నెటు జూతును?
అలిగి యీసడింతు వేమొ!

పతి జేరుటె గతి యంచును
పలు మాటలు గఱపి తీవు!
ఆల విభు జేరగ నంపిన
యానతి నెఱవేర్ప నయితి! ॥అమ్మా॥

పలుకు పాట నిచ్చి నాకు
పన్నుగ నాట్యమును నేర్పి
అల్లనాటి గోపికవని
యానతిచ్చి యంపితివీ! ॥అమ్మా॥

నీ నేర్పిన వన్ని గూడ
నెఱవేర్చితి గొఱతలేక !
రాడు గదా గోవిందుడు
రమ్యమురళి నూదుకొనుచు! ॥అమ్మా॥

నీడవోలె కనిపించును
నిలిచి కోర్కె నెరవేర్పడు!
అందమంత జూపించును
అలరింపడు యెదను జేర్చి! ॥అమ్మా॥

ఎందుకమ్మ

ఎందుకమ్మ బ్రతుకు మీద
ఇంత యాసలేదు నాకు!

నీలోనే కలిసిపోవ
నిలిచితి నను జేర్చుకొనుము!

ఎందుకమ్మ బ్రతుకుమీద
ఇంత యాసలేదు నాకు!

ఉల్లాసముతోని గూడి
సల్లాపము లాడితిని!
మనసుచింత బాపి నన్ను
మన్నన తా జేయదుగద! ॥ఎందుకమ్మ॥

అల గజేంద్రునికివోలె
యఱచితి నే మోమునెత్తి
బాలుడు ప్రహ్లాదు వోలె
భక్తిజేసి వేడితిని! ॥ఎందుకమ్మ॥

గోపికవలె ఘల్లుమనే
కూరిమి గజ్జెల మ్రోతను!
పాటలెన్నొ పాడితిని
పలుకులెన్నొ మధురభక్తి! ॥ఎందుకమ్మ॥

వినిపింపదు! కనిపింపదు!
విమలమైన తన రూపము!
పలుకుపలికి నాదు విరహ
బాధనింత దీర్ప రాదు! ॥ఎందుకమ్మ॥

ఇంత కఠినమయిన మనసు

ఇంత కఠినమయిన మనసు!
యింత కటకు దనమెందుకో!

ఇన్నినాళ్ళ తపసులోని
కన్నీళ్ళను గానడు గద!

ఇంత కఠిన మయిన మనసు
యింత కటకు దన మెందుకో!

కొండ కోనలందు దిరిగి
కోరిక నేకాంతముగా!
పిలిచితి గద కావుమనీ
ప్రేమమీర వినతులతో! ॥ఇంత॥

అల్లనాటి గోపికనని!
యూసించితి నీ కొరకని!
మధుర గీతములను బాడి
మాధుర్యము నొలికితినీ! ॥ఇంత॥

చిరదాసిని యని యంటిని
చేరదీసి గావుమంటి!
దరికిరాడు దయజూపడు
దారుణమది యేమో మఱి? ॥ఇంత॥

శిరసువంచి మ్రొక్కుచుంటి
చేరదీయు మమ్మ నన్ను!
మొగము దాచికొనగ నిమ్ము
ముదమందగ నీ యొడిలో! ॥ఇంత॥

మఱచిపోయిన విభుని

మఱచి పోయిన విభుని మనసు త్రిప్పగలేను!
మోముత్రిప్పిన పతిని మురిపింపలేనుగా!

నీలోన నిద్రింతు నిఖిల మంతా మఱచి
తలదాచుకొననిమ్ము దరిజేరు నందాక

మఱచిపోయిన విభుని మనసు త్రిప్పగలేను!
మోము త్రిప్పిన పతిని మురిపింపలేనుగా!

విరహమున తపియించి వేదనను కృశియించి
కలతపడినా మనసు వలతవడినా మోము!
నీ యెడిని దాచుకొని నీ ప్రేమ హస్తమున
స్పర్శలను గోరుచూ దయను వేడుచునుంటి! ॥మఱచి॥

ఆకాశ హర్మ్యాల యందాల మేడలను
తూగుటుయ్యాలలను దూగ యాశలులేవు!
నీ ప్రేమ పర్ణకుటి నింగి చుక్కలుజూడ
మధుర నిద్రను నిచ్చి మాధుర్యమును గూర్చు! ॥మఱచి॥

అలసి సొలసీ పోతె అందాల కృష్ణునీ
వెదికివెదికీ పిలిచి వేసారితిని తల్లి!
కాసంత దయజూపి కూసంత చోటిచ్చి
కనుమూయ నీయొడిని! కనికరింపవె తల్లి!

మఱచిపోయిన విభుని మనసు త్రిప్పగలేను
మోముత్రిప్పిన పతిని మురిపింపలేనుగా!

బాలగోపాలుని

బాలగోపాలుని భక్తితో సేవింప
అంపితివిగద తల్లి యలరార భువికి!

తన్మయముతో వేడి తరియింప జీవితము
మధురమూర్తిని జేర మాట దెలిపితివి!

బాలగోపాలుని భక్తితో సేవింప
అంపితివిగద తల్లి యలరార భువికి!

భాను డుదయింపగా బంగారు కాంతిలో
నిలిచి పిలిచితినమ్మ నిర్మలంబగు మదిని!
మధుర గీతములతో మాధుర్య మొలికించి
వీధులన్నీ తిరిగి వేదనను బాడితిని! ॥బాల॥

కిన్నెరయు కరిగినది కీర్తనము కరిగినది!
మధురాక్షరంబులను మాధుర్యమును గూడ!
నింగినేలయు గూడ నిలిచి కన్నులనీరు!
ప్రకృతిమాతయు గటిగి ప్రవహించె నశ్రువులు! ॥బాల॥

కాలమెంతో గడిచి కలగుండు బడితిని!
నిలువలేనే తల్లి నీరజాక్షుని గనక!
మఱల జన్మము నిచ్చి మన్నించెదవుగాని
ఈ బ్రతుకు నిక జాలు! నింక నను జేర్చుకొను!

బాలగోపాలుని భక్తితో సేవింప
అంపితివిగద తల్లి! యలరార భువికి!

ఎంతకాల మెంతకాల

ఎంతకాల మెంత కాల
మంత వింత! గడిచిపోయె!

సుంత దయయు రావు శాంతీ
అంతరంగ మేలాంటిదో!

ఎంతకాల మెంతకాల
మంత వింత! గడిచిపోయె!

కొండలన్ని వంత బలుక
కోనలును ప్రతిధ్వనింప!
పిలిచిన పిలుపుల వీని తా
ప్రేమనాలికి రాదుగదా! ॥ఎంత॥

పాడిన నా భావగీతి
బంగారపు రాగధ్వనులు
వినడుగదా కనికరించి
వేదన తొలగింపదాయె! ॥ఎంత॥

గత జన్మల వికృతియో
కలదో లేదో పుణ్యఫలము
ఈ జన్మమునందు దగిలి
ఏ దోసము లొనరించితొ? ॥ఎంత॥

కర్మబంధములను తొలగి
కడతేరగ శక్తి లేదు!
నను జేరుము శాంతిమాత!
నవజీవము మరల నొసగ! ॥ఎంత॥

మనసారగ

మనసారగ దెలుపుచుంటి
మఱల మఱల దెలుపుచుంటి !

అమ్మా! ఓ శాంతిమాత !
అవధరింపు! దయను దలచి !

మనసారగ దెలుపుచుంటి !
మఱల మఱల దెలుపుచుంటి!

మఱలజన్మ నిత్తువేని
మఱువకు సుమి నా మాటను
వేఱుజేయ బోకు నన్ను
వేణునాద లోలునితో! ॥మనసారగ॥

మధుర గీతితోని మఱల
మాధవు సేవించు నటుల
విమలమైన గాంధర్వము
విప్పారగ నా గొంతున ! ॥మనసారగ॥

భక్తితోని గోపాలుని
బాంధవ్యము గలుగునటుల !
గోపికనై మనసులోని
కోర్కె పైకి తెలుపునటుల ! ॥మనసారగ॥

ఈ జన్మకు నింక చాలు !
ఈ గీతము లీ భావము!
మఱుజన్మకు మఱల నిచ్చి
మమత జూపు ! శాంతిమాత ! ॥మనసారగ॥

ఎన్ని బాధ లెన్ని వ్యథలు

ఎన్ని బాధ లెన్నివ్యథలు !
నన్ను జేరనిమ్ము తల్లి !

వెన్నుని నను వేఱుజేసి
కన్నుల నూదుల బొడువకు !

ఎన్ని బాధ లెన్నివ్యథలు
నన్ను జేరనిమ్ము తల్లి !

కటలియందు బడద్రోయుము
కాననమున నిలుపుము నను !
మాధవు వేఱుంచ లేను !
మదిలోపల యొక నిమిషము ! ॥ఎన్ని॥

ఱెక్కలేని పక్షి నగుదు
నిక్కము నే సహియింపుదు !
కృష్ణభక్తిలేని బ్రతుకు
కష్టము నే సహియింపను ! ॥ఎన్ని॥

నేలపడిన చేప నగుదు !
విలపింతును వేదనలను !
మాధవు నే దలపకుండ
మఱు నిముసము బ్రదుకలేను ! ॥ఎన్ని॥

మాధవునీ, మధురగీతి
మనసునుండి తొలగింపకు !
ఎన్ని జన్మలయిన యిటుల
ఇంపొనర్పు ! శాంతిమాత ! ॥ఎన్ని॥

అమ్మా! శాంతినికేత !

అమ్మ! శాంతినికేత! అఖిల లోకేశ్వరీ!
నిదురింప నీయవే! నీ వాడిని శాంతీ!

బాధ లేకుండగా బరువు లేకుండగా
పండినా పండు తుని పడి రాలునట్లుగా!

అమ్మ! శాంతినికేత! అఖిల లోకేశ్వరీ!
నిదురింపనీయవే! నీవాడిని శాంతీ!

తెల్లనీ వెన్నెలల తెలిమబ్బులా మధ్య
కదిలేటి చంద్రునీ కాంతివలె పులకించి!
నన్ను మాయము జేసి నవచంద్ర లేఖలా
మఱల బుట్టింపవే! మాధవుని దాసిగను! ॥అమ్మ॥

సంజకాంతులలోని కుంకుమలు విరియగా
చల్లనీ గాలులను చలియించి పూరెమ్మ
పూవురాల్చిన విధము పొంగార యాదరము!
నిండార ప్రేమతో నిలుపుకొను యెదలోన! ॥అమ్మ॥

వేదనను గలిగించి వెతలు గలిగింపుకూ!
కర్మబంధము నుండి కడదేరునట్లుగా!
మాధవుని భక్తితో మదినిలుపునట్లుగా
దివ్యజ్యోతిని గలియు దిశను జూపింపవే!

అమ్మ శాంతినికేత! అఖిల లోకేశ్వరీ!
నిదురింపనీయవే! నీ వాడిని శాంతీ!

చుక్కలారా!

చుక్కలారా! రిక్కలారా!
చోద్యమైనా కాంతులారా!

మనసులోని కోర్కె విని నా
మాట మన్నన సేయుడీ!

చుక్కలారా! రిక్కలారా!
చోద్యమైనా కాంతులారా!

అందమైనా గగనమందున
సుందరము మీరలు చరించుట!
విందుగా నే దినమురిక మా
నంద మొందుచు జూచితిన్! ॥చుక్క॥

విభుని విరహము సైపలేకను
వేదనాగ్ని దహించి పోదును!
భస్మమైనా చితిని జూడుడు
భవ్యకాంతుల మిలమిలల్! ॥చుక్క॥

కనులకును మీ కాంతులకునూ
కలదు బాంధవ్యంబు కావున!
చితిని జూచి జాలిజెందుచు
చిత్రకాంతులు నింపుచున్! ॥చుక్క॥

తెల్లనీ పూవుల్ల కాంతుల
జల్లినా నా చితా భస్మము!
చల్లనీ గాలుల్ల ప్రీతిని
అల్లుకొను నిక శాంతితోన్! ॥చుక్క॥

ఉదయ కాలపు

ఉదయ కాలపు చల్ల గాలులు!
ఉస్సురుస్సున యాదులాడుచు!
భస్మమైనా నాదు చితిపై
పరువులెత్తకు డాటలన్! ।. ఉదయ॥

విభుని కొఱకయి వేదనాగ్నిని
వింతగా నే భస్మమగుదును!
మురళిలోలుడు వచ్చుదాకను
మోదమున చితి గావుడీ! ॥ఉదయ॥

భస్మ కణములు భక్తి పలుకును
భవ్యగానము చేయుచుండును!
చిలిపి గాలుల శబ్దములతో
జెఱుపబోకం డమ్మలూ! ॥ఉదయ॥

మధుర గాన మొనర్చు నా. చితి
మంజులంబగు స్వరములందున!
గోల జేయకు డమ్మలారా!
గూలజేయకు డాళలన్! ॥ఉదయ॥

భస్మ మొకచో జేరి 'మాధవ'
భవ్య మధురాక్షరము లగునూ!
గాలితెరలను జెఱుపకండీ
కాంతు డొచ్చెడి దాకయున్! ॥ఉదయ॥

బాటసారులు నెవరటన్నను
బదులు ఒక హరిదాసి యనుడూ!
ఎంతమాత్రము మించి చెప్పకు
డంతరంగము కలయగన్! ॥ఉదయ॥

కోకిలా !

కోకిలా! నే బోయి వత్తును
కొమరునా నా మాట వినుమా!
విభుని విరహము సైపలేకను
వేగ చితిపై నెక్కుచుంటిని! ॥కోకిలా॥

అనుసరించితి నీదు రాగము
అనుకరించితి నీదు కంఠము!
భక్తితో నా భావములతో
భవ్యగీతము లల్లితినిగద! ॥కోకిలా॥

ఎంత వేడిన యింతరాడూ!
పంతమేమో సుంత కనడూ!
కాంత! చితిపై భస్మ మగుదును
సుంత నిలువను పుడమిపైనీ! ॥కోకిలా॥

భస్మమైనా నాదు చితిపై
పర్వులెత్తును పికిలి పిట్టలు!
నాదు గీతము లనుకరించుచు
వలిగిపోవుచు రోదనలతో! ॥కోకిలా॥

కరుణతో కన్నీరు తుడిచీ
కలతనొందిన పికిలిపిట్టల!
హత్తి హృది 'హరిదాసి రాద'ని
యొత్తి పలుకుము!మెత్త మెత్తగ! ॥కోకిలా॥

మావికొమ్మ పైని

మావి కొమ్మ పైని మధురముగ బాడేటి
కోకిలా నా మాట కూర్మి వినవమ్మా!

మఱచిపోకమ్మ మన మధుర స్మృతులన్నిటిని
తియ్యనీ మనసైన తీపి కలలన్నిటిని!

మావి కొమ్మపైని మధురముగ బాడేటి
కోకిలా! నా మాట కూర్మి వినవమ్మా!

మాధవుడు వచ్చునని మది బొంగితిమిగదే!
కమ్మనీ భక్తితో గాన మొనరించితిమి!
నీవు రాగము దీయ నేను భావముగూర్చ
వనమంత గీతాల వలపులే కురిసినవి! ॥మావి॥

విరహ మోర్వగలేక వేగ చితి నెక్కితిని!
భస్మమగుదును వేగ భవ్యవేదికపైని!
భూతి నంతా కలుపు పొంగారు గోదారి!
తర్పణము నాకిమ్ము దగు స్నేహ బంధమున! ॥మావి॥

మావి పూవులుదెచ్చి మధురాక్షములతో
హరిదాసి యని కూర్పు! అందాల వరుసగా!
అపుడపుడు పాడుకో! అలరి మనగీతాలు!
మన చెలిమి దలుచుకొని మధురాశ్రువులు రాల్చు!

మావి కొమ్మ పైని మధురముగ బాడేటి
కోకిలా నామాట కూర్మి వినవమ్మా!

పాడుకో! కోకిలా!

పాడుకో! కోకిలా! పదనిసల సరిగమల
కోనలన్ని ధ్వనింప కూర్మి గీతాల్లా!

    దూరాన పక్షులూ దురపిల్లి మ్రానుకొని
    కలువ తామరలనూ కలత నలతలు మాయ!

పాడుకో! కోకిలా! పదనిసల సరిగమల
కోనలన్ని ధ్వనింప కూర్మి గీతాల్లా!

పయనమయి వచ్చేటి బాటసారులకు వే
పన్నీటి జల్లుగా బంగారు వీణా!
మధురగీతము పాడి మాధుర్యమును నిండి!
నా కథను వినిపింపు నవ్య ఛందస్సుతను! ॥పాడుకో॥

కథవినుచు యాత్రికులు కన్నీరు నొలుకుదురు
చాతకంబుల వేగ చనుదెంచ కబురంపు!
పుడమి బడరాదుగద పొరలేటి కన్నీరు!
చాతకంబులు త్రావు చనుదెంచు నశ్రువుల! ॥పాడుకో॥

మనసంత శాంతమై మాధుర్యమున నిండి
నాగీతమును మరియు నీ రాగమును వినియు!
భక్తి నిండారినా బరువయిన మనసుతో
పయనమయి పోవుదురు భద్రముగ యాత్రికులు!

పాడుకో కోకిలా! పదనిసల సరిగమల
కోనలన్ని ధ్వనింప కూర్మి గీతాలూ!

వనవీధి నున్న ఓ

వనవీధి నున్న ఓ వన్నెలా తరులార!
చిత్రముగ పూచినా చిన్ని లతలారా!

నా నాధు డిటు రాగ నయముగా దెలుపుడో
విరహవేదన గాథ విన్నవింపుడు దయను!

వనవీధి నున్న ఓ వన్నెలా తరులార!
చిత్రముగ పూచినా చిన్ని లతలారా!

వేడి సుడి గాలులను విలవిలా తపియించి
పూమొక్క ధరణిపై పొలువుగా యొరిగినటు!
విరహమున వేగుచూ వేగ చితి బేర్చుకొని
భస్మమై పోయినది పడతి యని దెలుపుడో! ॥వనవీధి॥

పూమాల గ్రుచ్చినది పొలుపుగా మల్లెలను
కనులింత జేసికొని గాంచినది నీకొఱకు!
ఆశ నిరాశయై యంతరించిన దనుచు
పూమాల జూపుడో పుడమి దేవతలార! ॥వనవీధి॥

నా కూర్చినా మాల నాధునకు శ్రద్ధముగ
యందించి జూపుడో యలరు నా చితిగూడ!
చితి భస్మమును జేత స్పృశియింప వేడుడో
పంచభూతములందు పడతి కలిసిన దనుడు!

వనవీధి నున్న ఓ వన్నెలా తరులార!
చిత్రముగ పూచినా చిన్ని లతలారా!

చిన్ననాడే నేను

చిన్ననాడే నేను చిరకాల సఖునిగా
వన్నెలాకృష్ణునీ వరుస గలిపితినమ్మ!

నను స్వీకరించినా నను దూరముంచినా
ఆతడే పతియనుచు ననుసరించితినమ్మ!

చిన్ననాడే నేను చిరకాల సఖునిగా
వన్నెలా కృష్ణునీ వరుస గలిపితినమ్మ!

పూమాల గ్రహియించి పొలుపుగా నాపూజ
లందకున్నను గూడ యాతడే సఖుడమ్మ!
సప్తపదులను వేసి చరియింపకున్ననూ
పతియంచు దెలుపుదును పదిమందిలో నతని ॥చిన్న॥

అందాల జాబిలిని యంపితిని పిలువగా!
చిన్ని చుక్కలజేత విన్నపము నంపితిని!
రాడుగద నా స్వామి రమణీయ రూపమున!
పిల్లనా గ్రోవితో అల్లనా బాడుచును! ॥చిన్న॥

ఆతడే సర్వమని యాత్మ నర్పించితిని!
పూని నిలువగలేక పుడమిపై విరహమున!
చితి నెక్కుచుంటి నే లతలార! తరులార!
అపుడయిన దయతోని హరి వచ్చునో యేమొ!

చిన్ననాడే నేను చిరకాల సఖునిగా
వన్నెలా కృష్ణునీ వరుస కలిపితినమ్మ!

నను దూర ముంచినా

నను దూర ముంచినా నా నాథు డెపుడయిన
యిటువచ్చు నను జూడ నింపుగా జెలులూ!

పడిపోవనున్న నా పర్ణకుటినీ జూపి
చితిని జూపింపుడో! లతలార! తరులార!

నను దూర ముంచినా నా నాథు డెపుడయిన
యిటువచ్చు నను జూడ నింపుగా జెలులూ!

వీధి వీధుల నెన్నొ విమల గీతములతో
బాడుచూ తిరిగినది పలుకు కిన్నెరతోని!
మసియైన దనుచునూ మాధవుకు దెలుపుడో!
మౌనకిన్నెర నపుడు మాధవుకు జూపుడూ! ॥నను॥

గలగలా ధ్వనియించు గజ్జెలన్నియు గూడ
గవ్వలన్నీ యరిగి గలగలలు యాగినవి!
అరిగిపోయిన గజ్జె లలరు దారముజూపి
నీ విరహ జ్వాలచే నేలత యిట్లయినదనీ! ॥నను॥

ఈ పర్ణకుటియందె యిల్లాలు బ్రతికినది!
తనసర్వ మర్పించి ధన్యాత్మ యైనదని!
నా జీర్ణ కుటియందు నా నాథు పాదమును
అడుగిడగ జేయుడో యతివలారా! యపుడు!

నను దూర ముంచినా నా నాథు డెపుడయిన
యిటువచ్చు నను జూడ నింపుగా జెలులూ!

వచ్చినా నా నాథు

వచ్చినా నా నాథు నొనర నొప్పింపకుడు!
కఠినములు బలుకుచూ కలత గూర్పకుడూ!

చెలులార! తీయనీ సేవలందింపండి!
చివురులను బూవులను జిలకరించుచు విభుని!

వచ్చినా నా నాథు నొనర నొప్పింపకుడు!
కఠినములు బలుకుచూ కలత గూర్పకుడూ!

నా పర్ణకుటి జూపి నయముగా నందాల
పూదోట జూపుడో పులకరింపగ విభుడు!
తులసిదళములతోని తొలిపూత మల్లెలను
జతజేసి హారమును సర్వేశ్వరుని కిందు! ॥వచ్చినా॥

పర్ణకుటి లోపలికి ప్రభువు విచ్చేయగా
భద్రాసనము వేగ ప్రభువునకు జూపండి!
ఆరిపోయిన దీప మలరింప జ్యోతిగా!
కాంతి కిరణాలతో శాంతికూర్పమనండి! ॥వచ్చినా॥

నను బ్రోవకున్ననూ నా కుటీరమునందు
నడుగిడగ జేయుడో! యతివలారా! యపుడు!
నా పూజ పుష్పమును! నా దీప జ్యోతినీ!
దర్శింప జేయుడో! ధన్యాత్మ నే నగుదు!

వచ్చినా నా నాథు నొనర నొప్పింపకుడు!
కఠినములు బలుకుచూ కలత గూర్పకుడూ!

నా వార్త విని వేగ

నా వార్త విని వేగ నా నాథు డిట కొచ్చు
మనసులో మేఘాల మసకలే క్రమ్మా!

ఆరినా చితి జూచి యాత్మలో ననుదలచి
మనసంత వికలమగు మాధవుని కపుడమ్మ!

నా వార్త విని వేగ నా నాథు డిట కొచ్చు
మనసులో మేఘాల మసకలే క్రమ్మా!

కుప్పించి మాటలను నొప్పింపకందమ్మ
కష్టాలు తప్పవుగ కాలగతి యింతేను!
మనసార సేవలను మాధవుని కర్పించి
పుణ్యఫలముల గొనుడు! పురుషార్థముల గొనుడు! ॥నా వార్త॥

తెరచినా ద్వారమును దెరచినట్లుంపుడూ
తలుపులను మూయకుడు తగ మఱలి పోవునో!
భద్రాసనము నట్టె పదిలముగ యుంపుడో!
ఆసీనుడగు నందె యందాల మాధవుడు! ॥నా వార్త॥

నా కుటీరమునందు నవనీత చోరుడూ!
ఆసీనుడై తనదు నతి మనోహరమైన!
మురళినాదును మధుర మోహాలు చిందగా
తరులార! లతలారా! తన్మయము నొందుడూ!

నా వార్త విని వేగ నా నాథు డిట కొచ్చు
మనసులో మేఘాల మసకలే క్రమ్మా!

కనుకొలుకులందునా

కనుకొలుకు లందునా కన్నీరు నింపకుడు!
మనసులోని కలత మఱి మఱీ పొంగా!

చితినెక్కినా చెలియ జేర మఱి రాదనుచు!
తరులార! లతలార! తగ చింత నొందకుడు!

కనుకొలుకు లందునా కన్నీరు నింపకుడు
మనసులోని కలత మఱి మఱీ పొంగా!

హరి విరహ బాధ నే నాపలేకను యిటుల
చితినెక్కు చుంటిగద! చివురు పువ్వుల్లార!
మృత్యు మాతయుగూడ మదముతో పిలిచినది
తలదాచుకొందు నే తల్లి వొడిలో వలెను! ॥కనుకొలుకు॥

ఆకాశమున హంస యలరి యెగిరిన యటుల
మబ్బు చాటున తార మసక మసకయినటుల!
భూమి యాకాశాలు పొలుపుగా కలిసినటు!
నే శాంతి లేఖలో లీనమగుదును తెలులు! ॥కనుకొలుకు॥

తల్లివొడిలో పాప స్తన్యమును ద్రావుచూ
తన్మయము జెందినటు తనువు చాలించుదును!
ఉయ్యాల యూగినటు ఊహలను భావమటు!
పయనమై పోదు నే బాధ నొందకుడమ్మ!

కనుకొలుకు లందునా కన్నీరు నింపకుడు!
మనసులోనీ కలత మఱి మఱీ పొంగా!

హరి విరహ తాపమున

హరి విరహ తాపమున యాత్మార్పణం బనుచు
చితి నొందినా తలము చిన్నారి తరులూ!

మంచి గంధమ్ము జల్లి మల్లెపూవులతోని
రంగవల్లులు దిద్ది రాజింప జేయరే!

హరి విరహతాపమున యాత్మార్పణం బనుచు
చితి నొందినా తలము చిన్నారి తరులూ!

ఎండినా పూవులను పండినా యాకులను
వేదికను జేయుడీ విమల నది రేగడిని
రంగురంగుల పూల రమణీయ పుప్పొడుల!
సంక్రాంతి ముగ్గులను చతురతను వేయుడీ! ॥హరి॥

స్వస్తి గోరుదును నే సర్వజీవులకునూ!
'స్వస్తి ప్రజాభ్యః' యని స్వస్తికను వేయుడీ!
అటు నెగురు యిటు నెగురు అందాల పిట్టలూ!
నా సమాధిని నిలిచి నాట్యమాడగ కోర్కె! ॥హరి॥

చిన్నపిల్లలు వచ్చి చిన్నారి పలుకులను
నా సమాధిని జేరి నటనాలు సలిపెదరు!
ఆటంక బరుబకుడు నాటలాడగ నిండు!
పిల్లలంటే నాకు ప్రీతి యని తెలియుగద!

హరి విరహ తాపమున యాత్మార్పణం బనుచు
చితి నొందినా తలము చిన్నారి తరులూ!

చితి నెక్కుచుంటి నే

చితి నెక్కుచుంటి నే చిన్నారి పిట్టలూ!
మనసైన నా కోర్కె మధురిమను దీర్పుడూ!

నా రామ కృష్ణులను నా యిష్ట దైవముల
తుదిసారి జూడగా తొలుకుతున్నది మనసు!

చితి నెక్కుచుంటి నే చిన్నారి పిట్టలూ!
మనసైన నా కోర్కె మధురిమను దీర్పుడూ!

బాల్యమందున రామభక్తిచే నుప్పొంగి
వేలపూజలను నే వేడుకను జేసితిని!
మనసు నర్పించితిని మాధవుకు నటుపైని
తీయనీ రాగాల తేనెలను జిందితిని! ॥చితి నెక్కు॥

పిల్లనా గ్రోవినీ పిలుపులను వినిపించి
మాయజేసీ నన్ను మధురిమలు కురిపించె!
గొల్లపిల్లని పోరు పడలేక నే నిటుల
చితి నెక్కుచుంటి గద! చిన్నారిపిట్టలూ! ॥చితి నెక్కు॥

చివరిసారిగ వారి జేరి పూజింపనీ
మనసార పూలతో మాల నర్పింపనీ!
పీఠమున నున్న యా ప్రేమమూర్తుల రెండు!
కడసారి జూచి నే కఠినశిల నెక్కుదును!

చితి నెక్కు చుంటినే చిన్నారి పిట్టలూ!
మనసైన నా కోర్కె మధురిమను దీర్పుడూ!

జమ్మిచెట్టూ! నీది

జమ్మిచెట్టూ నీది జాలి మనసవును గద!
చిన్నపని జేయుమా! చెలగి ఋణబడుదూ!

కృష్ణ విరహముజేత కృశియించి కృశియించి
చితి నెక్కుచుంటి నే చెలగి మఱు జన్మకయి!

జమ్మిచెట్టూ నీది జాలి మనసవును గద
చిన్నపని జేయుమా ! చెలగి ఋణబడుదూ!

చిగురాకు పూవులను జినిచిన్ని పదములను
మధురభావాలతో మాలగ్రుచ్చితినమ్మ!
మురళీ స్వనాలుగా ముద్దుగా బలికేటి
అందాల గీతాల నలరి దాయుము తల్లి! ॥జమ్మిచెట్టు॥

ఈ మధుర గీతాల నింపుగా కృష్ణుతో
ఆడిపాడితినమ్మ యాత్మ విరి తోటలో!
నీ కొమ్మపై దాచి నే బోవుచుంటినీ!
మరుజన్మ కందింపు మాధవుని గీతాలు! ॥జమ్మిచెట్టు॥

ఈ మధుర గీతాల యీ మధుర భావాల
మఱుజన్మ బాడుదును మధుర స్వరములతోని
భద్రపరుపుము తల్లి బంగారు పూలతో
పూజింతునే నిన్ను పున్నమా రాత్రులను!

జమ్మిచెట్టూ నీది జాలి మనసవును గద
చిన్నపని జేయుమా! చెలగి ఋణ బడుదూ!

శ్రీరామ కృష్ణులా !

శ్రీరామ కృష్ణులా! హే రామ కృష్ణులా!
ప్రేమతో నే నిచ్చు ప్రణతులను గొనుడూ!

అఖిల జీవులయందు నిఖిల వస్తువులందు
అలరారుచుందు గదా ఆత్మ స్వరూపులయి!

శ్రీరామకృష్ణులా! హే రామకృష్ణులా!
ప్రేమతో నే నిచ్చు ప్రణతులను గొనుడూ!

ఊహ లొచ్చిన నుండి యూసు తెలిసిన నుండి
మిము భక్తి జేసితిని మీదివ్య యాత్రలను
నామముల స్మరియించి రమ్యగాథల వినుచు
కీర్తనల బాడితిని కన్నీరము బెట్టి! ||శ్రీరామ||

భక్తి చిత్తముచేత పదములను జతగూర్చి
గీతముల వ్రాసితిని గిరులపయి పాడితిని
మిము బొందగా తివిరి మిగుల వ్యధ జెందితిని
రావుగద మీదయలు రమ్యమగు దీవెనలు! ||శ్రీరామ||

ఈ జన్మ కిక మీద యింక మిము బొందగా
ఆశ లేదందుకే యలరి చితి జేరితిని!
మన్నింపు డొక కోర్కె మాధవా! రాఘవా!
మీ భక్తి నా మదిని మిగిలియుండాలెపుడు !

శ్రీరామ కృష్ణులా! హే రామకృష్ణులా!
ప్రేమతో నే నిచ్చు ప్రణమ్ములను గొనుడూ!

చిన్నారి చిలుకలూ !

చిన్నారి చిలుకలూ చివఱిమాటను వినుడు
గుండె బగులకుడమ్మ గుణవంతురాండ్రూ!

చితి నెక్కుడాన నే చిన్నారి పలుకులను
ననుచుట్టి యాపకుడు నా ప్రేమ సఖియలూ!

చిన్నారి చిలుకలూ చివఱిమాటను వినుడు
గుండె బగులకుడమ్మ గుణవంతురాండ్రూ!

కృష్ణ విరహముచేత కృశియించి విలపించి
బ్రతుకు భారము నింక భరియింప లేకనూ
కబురంపితిని వేగ కమ్మనీ శాంతినీ
అమ్మ కౌగిలికి వలె యరుగుదును భద్రముగ! ॥చిన్నారి॥

నేను లే ననుచు మది నీరసింపకుడమ్మ
కన్నీటి జాలులను కడలి గలుపకుడమ్మ!
నా సమాధిని జూచి నలిగిపోకండమ్మ
హరిదాసి యని బిలిచి యడలిపోకండమ్మ! ॥చిన్నారి॥

వెన్నెలా రాత్రులను జిన్ని పలుకులతోని
సన్నసి రాగాల సఖియలతొ విచ్చేసి!
నా సమాధిని నిలిచి నవకుసుమ మాలికను
మల్లె పూవులతోని మధుర తర్పణ మిడుడు! ॥చిన్నారి॥

అపుడపుడు దలచుకొని యశ్రు తర్పణ మిండు
మీలోనె నేనుందు మిమ్ము మఱచిపో నెపుడు!
కలలలో కనిపింతు కమ్మనీ రూపాన
వినిపింతు నొకపాట విమల గాంధర్వమున! ॥చిన్నారి॥

మధువులను జిందేటి !

మధువులను జిందేటి మావి తరువులనూ మఱి
మాలతీ లతలనూ మందారములనూ!

నా సమాధిని బెంచి నలుగురికి నీడనూ
కల్పింపుడోయమ్మ కమ్మనీ శాంతినీ!

మధువులను జిందేటి మావి తరువులను మఱి
మాలతీ లతలనూ మందారములనూ! ॥చిన్నారి॥

జాటసారులు మిగుల బదలికను జెందుచును
చల్లనీ నీడలను జరియింప గోరుదురు!
మావిగున్నలు విసురు మధుర వీచిక లపుడు
మందార మాలతులు మధువులను వర్షించు ॥చిన్నారి॥

చిన్నారి మాటలను జగురొత్తు పాటలను
ఆడాలి పాడాలి యందాల చిలుకలూ!
మనసు చింతలుపోయి మాలిన్యములు మాని
చైత్యన దీపికల జాగృతిని పొందాలి! ॥చిన్నారి॥

కడు వృద్ధు లొచ్చెదరు కథలేవొ చెప్పెదరు
ఈ కొట్టు దోయమ్మ యోపికను జేసికొని
మోము ద్రిప్పకుడమ్మ ముసలివారని దలచి
నేదదీర్చుడు వారు చెప్పినది వినుకొనుచు! ॥చిన్నారి॥

ఈ మావిగున్నలూ యీ మాలతీ లతలు
ఈ సమాధెవరిదని యింపుగా ప్రశ్నింప!
చెలియొకతె హరిదాసి చితినెక్కె విరహమున
ఆమె స్మృతి చిహ్నమని యలరి పలుకందమ్మ! ॥చిన్నారి॥

నే విరహ వేదనను

నే విరహ వేదనను నిట్టూర్పు గాలులను
చిన్నారి కలువలూ! చితినెక్కుచుంటి!

హరివచ్చు నొకనాడు అందాల వనమునకు
స్వాగతంబిడుడమ్మ! సంపూర్ణ భక్తినీ!

నే విరహ వేదనను నిట్టూర్పు గాలులను
చిన్నారి కలువలూ! చితి నెక్కుచుంటి!

పుడమినంతా లేత పూరేకలను బఱచి
అడుగడుగునా హరికి యంజలిని ఘటియించి!
నా సమాధిని జూపి నను జ్ఞాపకము జేసి
స్వాగతం బిడుడమ్మ సంపూర్ణ భక్తితో! ॥నా విరహ॥

పున్నమీ రాత్రులను బులకించు వెన్నెలను
మురళీధరునిమీద ముద్దుగా బాడినా!
ఆపాట వినిపించి యందాలు జిందగా
పరవశము చేయుడో పన్నీటి జల్లుగా! ॥నా విరహ॥

హరిదాసి చితి నెక్కె యందాల మాధవా!
మాధుర్యమెటు బోయె? మనసెట్లు నిలిచినది ?
కరుణింపలేక యిటు గడతేర్చె నావ యని!
చింత గూర్చకుడమ్మ! శ్రీనివాసుని మదికి! ॥నా విరహ॥

కొండంత వేదనను కొలకులే నిండినవి!
కలువలే పూచినవి కమనీయ కాంతులను!
మే మామె బిడ్డలము! మేము వారసులమని
కలువ పువ్వుల్లార! కాంతునికి దెలపండి! ॥నా విరహ॥

మాధవుని గూర్చి

మాధవుని గూర్చి నే మదిలోన వ్రాసినా
కోటి గీతాలివిగా! కోకిలా గొనుమా !

మరు జన్మనెత్తి నే మరల గైకొందునే
పదిలపరుపుము చెలియ! బంగారు పేటికను!

మాధవుని గూర్చి నే మదిలోన వ్రాసినా
కోటి గీతాలివిగా! కోకిలా గొనుమా !

నీవు రాగము దీయ నేను పాటను బాడి
ఇన్నాళ్ళు జరిగినది యిరవుగా మనకమ్మ !
హరి విరహ వేదనను తరుగుచుండని చెలియా!
పంచభూతములలో బరగ శాంతిని బొందద!

చూచుచుంటివి గదా! సుదతి నా కష్టాలు
హరికొఱకు విలపించు నారాట మెంతయో
కరుణింప రాడుగద ! కాంతనని దలపడూ!
అందుకే చితినెక్కి యంతమగు చుంటినే!

నీ రాగ తాళముల నే కంఠమును గలిపి
పాడినా పాట లివి! పండినా దానిమలు !
దాచియుంపుము సఖీ! దయయుంచి నాపైని
చిన్నారి మావిపై చిగురు పూవులతోన !

మరల నాకివ్వాలి మాట దప్పకు సుమా!
చుక్కలూ చంద్రుడూ సుదతి మనకును సాక్షి!
మఱుజన్మమున గూడ మరల హరిదాసి నయి
మధుర గీతములతో మాధవుని కీర్తింతు !

కలకలా ప్రవహించు

కలకలా ప్రవహించు కరుణ కృష్ణమ్మా!
అమృతంపు రుచులూరు అమ్మ గంగమ్మా!

సకల సస్యశ్రీకి సారభూతవు నీవు
తెలుగు నేలను దడుపు శ్రీమహాలక్ష్మివి!

కలకలా ప్రవహించు కరుణ కృష్ణమ్మా!
అమృతంపు రుచులూరు అమ్మ గంగమ్మా!

నా విభుని పేరుతో నాట్యాలు చేయుచును
అలలతో సుడులతో అందాల నురుగులను!
కొండ కోనలుదాటి కూర్మి మైదానములు
కదలి గలిసితివిగద! కడు ధన్యవతి వీవు! ॥కలకలా॥

ఆ కృష్ణ విభుజేర అయితి నే గోపికను!
మదుర గీతములతో మాధుర్య మొలికితిని!
తీయనీ కంఠాన తేనె లొలికించితిని!
చేరలేనైతిగద! చిరసఖుని సన్నిధికి! ॥కలకలా॥

అందుకే నే నిటుల ఆత్మార్పణం బనుచు
చితి నెక్కుచుంటి నే సింగారములు వదిలి!
పాటలన్నీ స్వర్ణ పేటికను దాచితిని!
అందుకోవమ్మ! నీ యలలలో భద్రముగ! ॥కలకలా॥

నీ యొడ్డునను బుట్టి నీ తీర్థమును ద్రావి
ఆడి పాడితినమ్మ! అందాల కెరటాల!
అభిమానముంచుమా! అందాల కృష్ణమ్మ!
మరల నే జన్మింప మధుర పేటిక నిమ్మ! ॥కలకలా॥

గువ్వ పిల్లల్లార!

గువ్వ పిల్లల్లార! కూనిరాగాలతో
పాడుకొండమ్మ! నా ప్రణయ గీతాలూ!

రావియాకులపైని రంగు రంగులలోన
రాసి పెట్టితినమ్మ! రమ్యాక్షరములతో!

గువ్వ పిల్లల్లార! కూని రాగాలతో!
పాడుకొండమ్మ నా ప్రణయ గీతాలూ!

మీతల్లి దండ్రులూ మేత కఱిగిన యపుడు
తిరిగి వచ్చేవఱకు తీరికగ గూర్చుండి!
రావి యాకులు జూచి రమ్యమగు కంఠాన
హరి భక్తిగీతముల నలరి పఠియింపుడో! ॥గువ్వ॥

చిమ్మ చీకటిలోన చిఱునిద్ర తరువాత
మెలకు వొచ్చినపుడు మెసలుచూ కనుమూసి!
తల్లి రెక్కలలోన తన్మయముగా నుండి
పాడుకొనుడపుడు నా పాట సుస్వరములను! ॥గువ్వ॥

ఉదయ సంధ్యలు తొలికి యుదయాద్రి వెలుగులై
కమలములు వికసించి కాంతులూరే వేళ!
కమ్మనీ రాగాల నిమ్ముగా బాడండి!
అమ్మ నాన్నలుగూడ హసియింప మిము జూచి! ॥గువ్వ॥

రాగి యాకులపైని రాసినా పాటలను
గుదిగ్రుచ్చి కొమ్మపై కూర్మిదాయండమ్మ
చితినెక్కుచుంటి నే పతి విరహ వేదనను!
మఱుజన్మ తిరిగొచ్చి మఱల గైకొందునూ! ॥గువ్వ॥

రంగు రంగుల్లార !

రంగురంగుల్లార! అందాల సంధ్యలూ!
నింగి నేలను విరియు అందాల పువ్వులూ!

చైతన్య జాగృతికి సకల విద్యల కెల్ల
అధిదేవతలు మీరు నర్పింతు వందనము!

రంగు రంగుల్లార అందాల సంధ్యలూ!
నింగి నేలను విరియు అందాల పువ్వులూ!

తొలిసంధ్యతో సృష్టి తోరణము గట్టునూ!
మలిసంధ్యలో సృష్టి మాయమై పోవునూ!
మీనుండి గద నేను మీటి నా కిన్నెరను
పాటనేర్చితినమ్మ! ప్రణవ గీతిని గూడ! ॥రంగు॥

పాడినా పాటతో ప్రభు మనసు గలుగకను
దూరాన నుంచె నను దురపిల్లి దురపిల్లి!
చితినెక్కుచుంటినీ పతి విరహవేదనను
అపుడయిన హరి మనసు హారతిగ మారునా? ॥రంగు॥

పాడినా పాటలను గీసినా గీతికల
అందించుచుంటినీ అందాల సంధ్యలూ!
రంగు రంగులలోన రత్నాల దీపికల
పదిలముగ నుంపుడో బంగారు తల్లులూ! ॥రంగు॥

మఱు జన్మకయిన నే మధుర గోపిక నగుదు
తీయనీ కంఠాన తేనె లొలుకుచునుందు!
అపుడిందు గీతికల యలరి నే పాడుదును!
రాగాలతో నాడి రమ్య నర్తకి నగుదు! ॥రంగు॥

కిన్నెరా యేడువకు !

కిన్నెరా! యేడువకు! కిలకిలా నవ్వవే!
నా రోదనను జూచి నలిగిపోకమ్మా!

గతమంత మఱచిపో కన్నీళ్ళ నాపుకో!
ఎడబాటు లయ్యేనని విడబోకు ధైర్యమును!

కిన్నెరా! యేడువకు! కిలకిలా నవ్వవే!
నారోదనను జూచి నలిగిపోకమ్మా!

చిరకాల సఖ్యమిటు చెదిరి పోయినదనుచు!
చిఱుతీవెలను మీటి చింత బడ బోకమ్మ!
కానికాలముకదా! కన్నీళ్లదే బలము!
వేఱుబాటులు గలుగ విధి నిర్ణయముకదా! ॥కిన్నెరా॥

నిను విడిచి యెన్నడును నేనుండ లేదుకద!
నను విడిచి నీవునూ నడయాడ లేదమ్మ!
కలవపిల్లలవోలె గడిపితిమి గదమంత!
పాడుచూ మ్రోగుచూ ప్రభు కీర్తనల నెపుడు! ॥కిన్నెలా॥

నా హృదయ గీతికల కనుగుణముగా నీవు
నర్తనలు జేసితివి నవ్యశ్రుతులను బలికి!
మనసు భావాలకూ మధురతను గూర్చితివి!
నీ ఋణము దీర్చలే నెన్ని జన్మల కయిన! ॥కిన్నెరా॥

చితి నెక్కుచుంటి నే చిరకాల సఖ్యమా!
మఱల వచ్చెదనమ్మ మాట నిజమోయమ్మ!
ఆణిగుండు మందాక హంసపాదము లందు!
కోకిలాగొంతుకో కోన సెలయేటిలో! ॥కిన్నెరా॥

కాలి గజ్జియలార !

కాలి గజ్జియలార! ఘల్లునా మ్రోవకను
మౌన మూనితిరేల మధురతను వీడి?

విడిపోవు చుంటినని వెత నేల బడియెదరు
మఱల వచ్చెద నిటకు మాట నిజ మిది సుమా!

కాలి గజ్జియలార! ఘల్లునా మ్రోవకను
మౌన మూనితిరేల మధురతను వీడి!

పాట నేర్చిన నుండి పరమేశ్వరుని హరిని
మిము జేర్చి పాదముల మిగుల హర్షము జెలఁగ!
నాట్యమాడితి గదా! నవ్య గీతములతో
వర్ష మేఘము జూచు వన మయూరము వలె! ॥కాలి॥

పాడిపాడీ గొంతు ముడివడెను గాదమ్మ!
ఆడియాడీ పదము లరిగిపోయె గదమ్మ!
మిలమిలా మెరిసేటి మీరూపములు గూడ
మాధుర్యములు బోయె మారిపోతిరిగదా! ॥కాలి॥

ఎంత వేడిన హరికి సుంత కరుణయు లేదు
చింత భరియింపకను జిలి నెక్కుచుంటినీ!
మనకు దీరెను ఋణము మది చింత జేయకుడు
తిరిగి వచ్చెదనమ్మ! తీరుగా నొకనాడు! ॥కాలి॥

అందాక యుండుఁడీ యాజీర్ణ కుటియందు
నా పాటలను బాడి నర్తనలు జేయుడీ
మనుష లొచ్చిన యపుడు మౌనమును దాల్చుడీ!
నే నొచ్చి ధరియింతు నిండార మఱుజన్మ! ॥కాలి॥

మల్లె మాలతు లార !

మల్లె మాలతులార! మందార లతలార!
చితి నెక్క నను జూచి చిన్నబోకండి!

మధు మాస మిది కదా! మాధుర్యమును వీడి
మధురిమలు జిందకను మౌన మూనుట తగున?

మల్లె మాలతులార! మందార లతలార!
చితి నెక్కుచుంటినని చిన్నబోకండి!

మీ చివురు పూలతో మీపూల పుప్పొడుల
అర్చించితినికదా! అఖిలేశు శ్రీహరిని!
పూజించి అర్చించి పుట్టెడూ వేదనను
చితి నెక్కుతుంటి నే శ్రీహరిని గలియుటకు! ॥మల్లె॥

మీపొదల మాటునను మీపూల తావులను!
మధురగీతములతో మాధవుని పాడితిని!
మనసార నాకోర్కె మాధుర్యమును దీర్చి
జ్యోతిలో జ్యోతిగా ప్రీతి గైకొనడేల? ॥మల్లె॥

అందుకే చితినెక్కి అంతరించుచు నుంటి
పాటలివిగో! గొనుచు! పదిలముగ దాయుడో!
పూరేక లందునను పుప్పొడుల రంగులను
మఱుజన్మ నెత్తి నే మఱల వచ్చెద నుండి! ॥మల్లె॥

వ్రతమాచరించేటి వధువు కొక దోసిలియు
సంతానవతియైన సఖియ కొకదోసిలియు
తావి పూవులతోని తర్పణము లిడి నాకు
ఆత్మశాంతిని గలుగ నర్పింపుడోయమ్మ! ॥మల్లె॥

పిల్లలంటే నాకు

పిల్లలంటే నాకు ప్రీతి యని తెలియదా!
మల్లె మాలతులార! మందార లతలూ!

ఆటపాటలయందు నలరుచుందుదు కదా!
అందుకే నా పాట లలరి వారికి నిందు!

పిల్లలంటే నాకు ప్రీతి యని తెలియదా!
మల్లె మాలతులార! మాలతీ లతలూ!

పాప చిఱునవ్వులో పరమేశ్వరుండుందు!
పాప పుణ్యము లేమి పసిపాప తెరుగరూ!
బాలకుల దీవెనలు బ్రహ్మ దీవన లంచు
పెద్దలాడెడి మాట పేదసేయకు దమ్మ!

పాట నేర్వనినాడె పరగ ఊఁ ఊఁ యనుచు
రాగాలు దీసెదరు రమ్య గంధర్వులుగ!
మాటనేర్వని నాడు మధురమగు స్వరములను
పండితులు మెచ్చగా బలుకులను బలికెదరు!

చిగురు పువ్వులతోని చిందేటి పుప్పొడుల
తొసిలిని ముందిండు! తోరముగ నొకగీతి
పాడుదని యందింప బాల బాలికలపుడు
ఆడగా, పాడగా యది నాకు సంతసము!

నా సమాధిని జేరి నవ్వినా యేడ్చినా
యెగిరి గంతులువేసి గిలిగింత లాడినా!
చీదరింపకుడమ్మ! సింగార మది నాకు
పాలబుగ్గల జిందు బంగారు కొండలూ!

తరువైన లతనైన !

తరువైన లతనైన తరుణి నేనైనా!
రామకృష్ణుల దలతు రమ్య గీతికలా!

వారి బాటను నడతు వారి గీత చరింతు
వారి జీవిత పథము వర్తనను బయనింతు!

తరువైన లతనైన తరుణి నేనైనా!
రామకృష్ణుని దలతు రమ్య గీతికలా!

తండ్రిమాటను నిలుప తగవనమ్మునకు బోయి
మునుల కాపాడగా మోదమ్మున చరియించి!
దుష్టశిక్షణమునూ శిష్టరక్షణ జేయు
శ్రీరామచంద్రునీ శిరమ్మునను ధరియింతు! ॥తరువైన॥

ఒకమాట ఒకపత్ని ఒకబాణమని చెప్పి
ప్రజలమాటే ప్రభువు పాటింపవలెననీ
మమత సమతా ప్రేమ మానవత గిరిగీసి
విమల దాకిని జూపు విఖ్యాత రాములను! తరువైన॥

తలిదండ్రి చెఱ బాపి తగదుష్ట విభుజంపి
దుష్టశిక్షణ జరిపి దుర్నీతి నడగించి!
ధర్మపథమును జూపి తగ గీత బోధించి
మోక్ష మార్గము జూపు మోహనుని కృష్ణునీ! ॥తరువైన॥

గొల్లపిల్లలతోని గోపికలతో నాడి
మధుర గీతములతో మధుర నాట్యములతో
ముక్తిమార్గము జూపు మోహనాంగుని కృష్ణు
అనుదినము భజియింతు నాత్మార్పణం బనుచు! ॥తరువైన॥

పెంచినా పూలతలు

పెంచినా పూలతలు! పెనుచింత వీడి!
అతి సావధానమున నలరి వినుడమ్మా!

కన్నీటితో నన్ను సాగనంపకుడమ్మ!
చిన్ని చిర్నగవులను చిలకరించండమ్మ!

పెంచినా పూలతలు పెనుచింత వీడి!
అతిసావధానమున నలరి వినుడమ్మా!

కృష్ణ విరహముజేత క్రుంగి నా మదిలోన
చిఱునవ్వుతోని నే చితినెక్కుచుంటినీ!
మందహాసముజేసి మది శాంతి బఱపుడో!
చింతలను వంతలను జిందింపకండమ్మ! ॥పెంచినా॥

పాలతో నీటితో పన్నీటి జల్లులను
మిమ్ము బెంచితి నమ్మ మింటి చుక్కలు జూడ!
విడిపోవు టిది మనకు వేదనే యగుగాక!
సహియింపవలెను సుమ! సర్వేశ్వరుని యాజ్ఞ! ॥పెంచినా॥

వాసంతమున నాకు వన్నె పూవులతోని
తగతర్పణము లిందు తల్లివలె నను దలచి!
వర్షఋతుపూనందు వరుస జలధారలను!
పత్ర పుష్పములతో ఫలములను నొదులుడూ! ॥పెంచినా॥

హేమంతఋతువులో హిమబిందు లొక్కొకటి
పత్రాంతములనుండి పదిలముగ పూవులతో
తర్పణము లిడి నాకు తగ శాంతి నొసగుడీ!
చివఱి కోరిక సుమా! చిన్నబుచ్చకు డమ్మ! ॥పెంచినా॥

వన దేవతల్లార!

వనదేవతల్లార! ఒక మనవి వినుడమ్మ!
చితినెక్కుటకు ముందు చిన్ని నా మాటా!

ఇంతకాలము మీరు కాంతుడొచ్చు నటంచు
పలికినా పలుకులూ పలవరింతలు నాయె!

వనదేవతల్లార! ఒక మనవి వినుడమ్మ!
చితినెక్కుటకు ముందు చిన్ని నా మాటా!

నా నోము వ్రతములూ నాపూజ ఫలియింప
దీవనలు నిచ్చి నను దీప్తి గావించితిరి!
ఆ యాశతో నేను నంటి జీవించితిని
చితినెక్క వే నిపుడు దీక్ష బూనితినమ్మ ॥వన॥

కొండ కోనల నంత కోరికను ధ్వనియించి
పాట పాడితి గదా ప్రతిధ్వనులు వినుడమ్మ
నా గజ్జియల మ్రోత నలువైపులా వినుడు
దయలేని పతితోని తగవేల యికపైని! ॥వన॥

ఎప్పుడయిన మాధవుడు నిటు వచ్చినట్లయిన
నా చితిని జూపుడో నళినాక్షు కపుడయిన!
కంటితో జూచునో! కరమైన మోపునో!
చితిబూది ప్రేమతో చేతితో దాకునో! ॥వన॥

నా చితిని తన మురళి నాట్య మాడించునో!
ప్రేమతో నొకపాట ప్రీతితో పాడునో!
కాలినా బూదినీ కరముతో తా దాకి!
అంగాంగములు యందు నలరించుకొను నేమొ! ॥వన॥

వచ్చినా మాధవుని

వచ్చినా మాధవుని యొనర పూజింపుడూ!
వన దేవతల్లార! వరుసగా మీరూ!

మందార మకరంద మాధుర్యముల తోని
మధుపర్క మొసగుడో! మాధవుని కందఱును!

వచ్చినా మాధవుని యొనర పూజింపుడూ!
వన దేవతల్లార! వరుసగా మీరూ!

నా చితిని జూపుచూ నా నాథునీ కపుడు
నీ విరహ వేదనను నెలత యిట్లయినదని!
కన్నీటి నాపుకొని కలత నలతల దొలగి
వివరించి తెలుపుడో! విభుని కంతయు కథను! ॥వచ్చినా॥

చిన్ననాటినుండి చిరసఖుని నిను జేసి
యాడిపాడీ! గీతు లల్లినది విరహాన!
ఎదురుచూచీ చూచి యిన్నాళ్ళు దపియించి
చితినెక్కి భస్మమయి చెఱిగి పోయిన దనుడు! ॥వచ్చినా॥

శూన్యమైనా కుటిని సుందరుని రావించి
పాడినా గీతాల పత్రముల నందించి!
వెలిగేటి దీపమును వేడ్కతో జూపించి
కిన్నెరను గజ్జియల వన్నెలను జూపుడో! ॥వచ్చినా॥

పూదోట బూచినా పూవులను నందించి
పెంచినా పక్షులను ప్రేమతో జూపండి!
ఆహారమును మాని యలమటించెడు నాదు
లేడిపిల్లను జూపి లీల తలవాల్చుడో! ॥వచ్చినా॥

వన దేవతల్లార!

వన దేవతల్లార! వినయ మొప్పొంగగా
మాధవుని బూజించి మధుర వాక్యములా!

నను స్మృతికిదెందు నా పతికి నింపొందగను
గత చరిత్రమునంత కన్నులకు గట్టుడో!

వన దేవతల్లార! వినయ మువొప్పొంగగా
మాధవుని బూజించి మధుర వాక్యములా!

హరిదాసి పెంచినా హంసలన్నియు గూడ
హంస నడకలు మాని యల నీటి కొంగలయి!
వొయ్యారములు మాని యొంటి కాలున నిలిచి
చెట్టు పుట్టలబట్టి చెదిరిపోయిన వనుడు! ॥వన॥

తీయనీ కంఠాన తేనె లొలికించేటి
కోయిలలు కుహూ కుహూ కూ యనుట మానుకొని
వికటమగు ధ్వనులతో వినువీధి జొచ్చెనని
హరిదాసి విరహమని హరి వినగ దెలుపుడో! ॥వన॥

సెలయేటి జాలులవి చిత్రముగ మారినవి
గలగలా ధ్వనులనూ గమ్మునా మానినవి!
మౌన రోదనముతో మాటాడ కుండునది
నీ చైదమే యనుచ నీరజాక్షున కనుడు! ॥వన॥

కరుణరస భరితమై కారుణ్య వేదనను
పాలిపోతి మటంచు ప్రభువునకు దెలుపండి!
హరిదాసి విరహమున అయితి మిట్లనుచునూ
రాలినా పువ్వులా రాసులను జూపుడో! ॥వన॥

శిథిలమైనా నాదు!

శిథిలమైనా నాదు జీర్ణకుటి జూపించి
చిన్న పూదోటనూ చెలువొంద జూపి!

ఇచటనే చేసినది యెన్నెన్నొ పూజలని
యరవింద నేత్రునకు నన్నియును దెలుపుడో!

శిథిలమైనా నాదు జీర్ణకుటి జూపించి
చిన్ని పూదోటనూ చెలువొంద జూపి!

వ్రాలినా మొక్కలను వన్నెలేని పూల
చిగురాకులే లేని చిన్ని కొమ్మల జూపి
కన్నీటితో నిండి కలువలే పూచినా
నిండు కొలనును గనగ నీరజాక్షుం డపుడు! ॥శిథిల మైనా॥

నీటిపక్షులు లేని నిండయిన కొలకునూ
తుమ్మెదలు లేనట్టి తోయజములను జూపి!
చిన్నబోయిన వనము చింతనంతను దెలిపి
మన్నింపకూడదా? మాధవా! యని యనుడు! ॥శిథిలమైనా॥

ఎగిరి పోయెను చిలక యేకొండ కోనలకు
తెఱచినా పంజరము దిరుగా నున్నదీ!
కనికరించిన యింత కథ. జరుగకను బోవు!
నట్టింట రక్కసలు నడయాడెడివి కావు! ॥శిథిలమైనా॥

అనుచు దెలపండమ్మ యా హరికి వినయమున
వనదేవతల్లార! వరుసగా నా కథను!
కనికరము బుట్టగా కరుణ తొలుకాడగా!
కరుణాతో బిందువులు కదలాడు కన్నులను! ॥శిథిలమైనా॥

పెంచినా పూలతలు

పెంచినా పూలతలు పెను చింతలను బాసి
చిఱునగవు జిందుడూ! చిత్రముగ జూతూ!

గాలి కల్లలనాడి కదులుచూ మెదులుచూ
నన్ను నవ్వించండి! నా కంటి పాపలూ!

పెంచినా పూలతలు! పెను చింతలను బాసి
చిఱునగవు జిందుడూ! చిత్రముగ జూతూ!

జనన మరణము లవి సహజ మందరికినీ!
ఒకనాడు బోవలెను వల్లభుని దగ్గఱకు!
హరి విరహమున నేను నాపజాలగ లేక
చితి నెక్కుచుంటినే చిన్నారి లతలార! ॥ పెంచినా॥

నా పాటలను బాడి నన్ను వీక్షించుడీ!
నా రాగములలోన నను గాంచు డమ్మలూ!
నేను లేనని దిగులు నిముసమందైన ననూ!
మనసులోనికి దేక మధువు లొలకగ వలయు! ॥ పెంచినా॥

ఉదయ సంధ్యలయందు మధుర కంఠముతోని
కొయిలమ్మా పాడు కొసరి నా పాటలను!
పాటలను శ్రుతి కలిపి పాడుకొనుడూ మీరు!
వీణ తీగెలు కదిలి విరిసినటు నాదములు! ॥ పెంచినా॥

మాటు మణిగిన రేయి యాటుపోటులు లేక
దూరమున సెలయేటి తోరమగు పాటతో!
గొంతు కలిపీ పాడి కొసపూలు విరయగా
ననుజూచు కొండమ్మ నా పాటలో నన్ను! ॥ పెంచినా॥

హంస ధ్వని

తరులార! లతలార!

తరులార! లతలార! తగ నాదు మాట విని
మనసులో నుంచుకొని మసలుకొండమ్మా!

పాటలను అమ్ముకొని పసిడి నార్జింపకుడు
చెడుదారులను బోవ జేటగును తుద కెపుడు!

తరులార! లతలార! తగ నాదు మాటవిని
మనసులో నుంచుకొని మసలుకొండమ్మా!

ముత్యాల వర్తకులు ముదముతోడను వచ్చి
పాటకొక ముత్తెమును బరగ యిచ్చెదమనుచు!
ముత్యముల యాశతో ముదముతో నాపాట
అందింపకండమ్మ! యటుపైని మోసమగు! ॥తరులార॥

పడవ నది పేవాళ్లు పాటకయి వస్తారు
శ్రమకోర్చి నేర్పండి సరసముగ మాటాడి
ఐలెస్స యనుకొనుచు నందాల శ్రుతిలయల
పాడుకొందురు గదే! పరగ నాకది లెస్స! ॥తరులార॥

పిల్లనా గ్రోవినీ యల్లనా బాడుచూ!
గొల్లపిల్లలు రాగ కోర్కెతో నొకపాట!
రాగతాళములతో రమ్యముగ నేర్పండి!
తన్మయముతో వారు దగ బాడుచుందురూ! ॥తరులార॥

మురళితో బాడగా ముద్దు నాపాటలను
కొండంత సంబరము కోర్కెతో వినుచుందు!
పండ్లుఫలముల నిచ్చి పరగ పూమాలికల
అర్పించి పాడించి యంపుడో వారలను! ॥తరులార॥

సెలయేటి జాల!

సెలయేటి జాల! యిక చాలు రోదనమూ!
మనసు ధైర్యము జేసి మసలుకోవమ్మా!

ఇన్నాళ్ళ స్నేహమును ఇంతటిని సరిసరీ
కనబడనులే యింక కన్నులను మెదలనూ!

సెలయేటి జాల! యిక చాలు రోదనమూ!
మనసు ధైర్యము జేసి మసలుకోవమ్మా!

ఎత్తు పల్లము లెన్నొ యొత్తిగిలి ప్రవహించి
నా కుటీరము ముందు నాట్యమాడితివమ్మ!
నీపాట నాపాట నిలిచినది కానలో
ఓంకార మనునట్లు వయ్యార మొలికినది! ॥సెలయేటి॥

నేను పాటను బాడ నీవు శ్రుతి లయలతో
వరుస కలిపితివమ్మ వయ్యారి ధ్వనులతో!
పశు పక్షులన్నియును బరవశము జెందేవి!
ఆ దినము లింక మఱి యలరి రావు గదమ్మ! ॥సెలయేటి॥

చితి నెక్కుచుంటినని చింతింప బోకమ్మ!
మరుజన్మ నెత్తి నే మఱల వచ్చెదనమ్మ!
మౌన రోదనముచే మసిలి బోకోయమ్మ!
తల్లి యొడి లోకి నే దగ బోవుచుంటినే! ॥సెలయేటి॥

నీవె ధైర్యము జెడిన నిను జూచి యేడ్చెదరు!
జెలులెంత గొల్లుమని చెఱలోన బడినటుల!
సఖియలందఱి నిపుడు సంతోషమున దేల్చి
అల్లనా మెల్లనా చల్లగా నను బంపు! ॥సెలయేటి॥

వనదేవతల్లార !

వన దేవతల్లార! వందనము గొనుడూ!
దిగులుమానీ నన్ను దీవింపరమ్మా!

అచ్యుతుని మాధవుని అందాల కృష్ణునీ
పొందుదువుగాక యని పొసగ దీవింపుడీ!

వన దేవతల్లార! వందనము గొనుడూ!
దిగులు మానీ నన్ను దీవింపరమ్మా!

ఏజన్మలో నేను ఎచట జన్మించినను
హరికీర్తనను బాడి హరిని స్మరియించెదను!
ఒకసారి దర్శింప వరుస వేడితి ననుచు
వచ్చినా కృష్ణునకు మచ్చికను దెలుపుడూ! ॥వన॥

మందినా చితిదాపు మధురముగ నిలువబడి
మురళీ మ్రోయింపుమని మోదముగ దెలుపుడూ!
బ్రతికినా దినములను ప్రభు జూద లేనైతి!
చితియైన గాంచునా శ్రీహరిని దనివార! ॥వన॥

అతని విరహముతోని అందాల శైలిలో
మధుర పదములతోని మాధుర్య మొలుకగా!
తెలుగు పదములు కొన్ని తేటగా వ్రాసితిని!
మురళిలో జతజేసి ముద్దు లాలికింప మను! ॥వన॥

ఆ గీతముల నేను నలరి వ్రాసితినమ్మ!
నిను మఱచిపోననీ, నను మఱచి బోకుమని!
వేయి జన్మలకయిన విడివదదు భక్తియని!
ఆత్మార్పణం బనుచు హరికి వ్రాసితినమ్మ! ॥వన॥

నా కాలి గజ్జియలు

నా కాలి గజ్జియలు నవరాగ ధ్వనులతో
వనదేవతల్లార! వరుసగా మ్రోగూ!

విదియ చంద్రుని జూడ వేడుకను ధ్వనియించు
పున్నమీ వెన్నెలను పులకించు రసధునుల!

నా కాలి గజ్జియలు నవరాగ ధ్వనులతో
వన దేవతల్లార! వరుసగా మ్రోగూ!

పూవులూ చివురులూ పూచేటి సమయాన
కోకిలా గొంతెత్తి కూసేటి ఋతువులో!
మావి పూవులు పూచి మధువు లొలికే వేళ!
నా కాలి గజ్జియలు నటనాలు సలుపునూ! ॥నా॥

నల్లనీ మబ్బులూ నాట్యమాడే వేళ
ఉఱుము లుఱిమీ నింగి మెఱుపు మెఱిసే వేళ!
నెమిలి పింఛము విప్పి నృత్యమాడే వేళ
కదలాడు గజ్జియలు గడుచిత్ర గతులతో! ॥నా॥

చిక్కనీ వెన్నెలలు చిందేటి సమయాన
కలువ తామరపూలు కొలను పూచేవేళ
తారకల మధ్యలో తరుణ చంద్రుడు నవ్వ
గజ్జె లల్లలనాడు కమనీయ ధ్వనులతో! ॥నా॥

నాకాలి గజ్జియలు నావలెను బ్రదుకంత
మాధవుని కీర్తనల మనిలిపోయినవమ్మ!
ఆలయములో పాడి యలరించు నాట్యముల
దేవదానికి నిండు! దివ్యమగు గజ్జియలు! ॥నా॥

చిలుక గోరింకలూ !

చిలుక గోరింకలూ! చిన్నారి పిచ్చుకలు!
మఱచి పోకండి! నా మాధవుని గీతి!

నా భావ గీతమది నవ్యసుందర మది!
చిరకాల సుఖములను జేకూర్చునది చెలులు!

చిలుక గోరింకలూ! చిన్నారి పిచ్చుకలు!
మఱచి పోకండి నా మాధవుని గీతి!

ఉదయ సాయంత్రములు ఉదయించు సంధ్యలను
చల్లగాలులు వీచు సాంద్ర చంద్రికలందు!
ఒడియందు జేర్చుకొని ఓంకార రాగముల
ప్రేమమీరగ గీతి పిల్లలకు నేర్పుడూ ! ॥చిలుక॥

హరిదాసి యెవరనుచు నడుగ యా బాలకులు
హరిని ప్రేమించినా యబల యని దెలుపుడూ!
ఎవటి కేగిన దనుచు నింపుగా ప్రశ్నింప
చుక్కలా చాటునా సుడివడినదని యనుడు! ॥చిలుక॥

ఆకులను పూవులను యణిగిపోయిన దనుడు
మెఱుపు కాంతులయందు మిళితమైనది యనుడు!
హరివిల్లు రంగులను యతికిపోయిన దనుడు!
చితి నెక్కెనని వారి చిన్న పుచ్చుకుదమ్మ! ॥చిలుక॥

పండినా దాసిమ్మ పరువంపు గింజలూ!
మాధవుని గీతిలో మణిగుండు యణిగుండు!
పున్నమికి పున్నమికి పులకరించుచు నుండు!
మీ పిల్లలకు నిండు! మీరినా ప్రేమతో! ॥చిలుక॥

నంద గోపాలుడూ!

నందగోపాలుడూ నను గావ లేదనుచు!
కఠినోక్తులను బలికి కలత బడకండీ!

నా కూర్మి వనలతలు! నను బ్రోవకున్ననూ
మనసుతో నచ్యుతుని మరవ నెన్నటికయిన!

నందగోపాలుడూ నను గావ లేదనుచు!
కఠినోక్తులను బలికి కలత బడకండీ!

కోప తాపము జూపి కొలకొలలు బడవద్దు!
మల్లెపూవుల వోలె మనను నిర్మలముగనూ!
వచ్చినా స్వామికీ వన్నె వన్నెల పూల
మధుర స్వాగత మిందు మాధవుడు హర్షింప! ॥నంద॥

అడుగడుగునను పూల నతిభక్తి పూజించి
పూలవర్షము కురిసి పులకింపగా స్వామి!
మకరంద ధారలను మధుపర్క మర్పించి
పుష్పోడుల నొసగుడూ పూర్ణకుంభము లటుల! ॥నంద॥

నా కథను వినిపించి నా చితిని జూపించి
బ్రతుకంత నిను బాడి పంచత్వ మొందెనని!
వినయమున బలుకుడీ! విముఖత్వ మెందుకని!
చిరకాల విరహిణిని జే కొనక బోతివని! ॥నంద॥

కరుణాశ్రువులు మెదులు కల్యాణ ధామునికి
కనుకొలకు లందునా కమనీయ ముత్తెములు!
జారిపడు చాతకమ! సరసముగ చంచువున
అందుకొని గ్రోలుమా! యవనిపై బడకుండ! ॥నంద॥

వచ్చినా శ్రీహరిని

వచ్చినా శ్రీహరిని వన్నెలా సెలఁగేఱ!
మనసార పూజింపు! మమత పెంపొందా!

హరి నన్ను గావకను నలసతను జూపెనని
మనసులో నుంచుకొని మధురతను వీడకుము!

వచ్చినా శ్రీహరిని వన్నెలా సెలయేఱ!
మనసార పూజింపు! మమత పెంపొందా!

సన్నని రాగాన సరస గీతములతో
స్వాగతం బొసగుమా! స్వామి మది బులకింప!
కొబ్బరీ పాలవలె కొమరొప్పు నీ యలల
పాదాభిషేకమును ప్రభువునకు జేయుమా! ॥వచ్చినా॥

నీ యిసుక పొరలలో నీ జాలు తెరలలో
దాచినా కిన్నెరను దర్శింప జేయుమా!
గలగలా ధ్వనులీను కాలి గజ్జెలు గూడ
కనుల ముందఱ నుంపు కరుణరస ముదయింప! ॥వచ్చినా॥

కిన్నెరను జేపట్టి కీర్తనను నే బాడి
అచ్యుతుని దలచి నే నలరి యుండిన యపుడు
పాలపిట్టలు వ్రాసె పరగ నా చిత్రమును
చూపింపవమ్మ! నా సుందరాంగుడు జూడ! ॥వచ్చినా॥

పండినా యాకులను పరగ యా హరిమీద
గీతముల వ్రాసి నే కీర్తించినానమ్మ!
అపుడయిన హరిజూచు నందింపవే తల్లి!
కరుణ లేఖలు మెదులు కాంతు ముఖమందునా! ॥వచ్చినా॥

పిల్లనగ్రోవినీ

పిల్లనాగ్రోవినీ ప్రేమమీరగ దాల్చి
పాడుచును హరి వచ్చు పన్నుగా నిటకూ!

గొల్లపిల్లుడు గాదు; గోవిందుడే యతడు!
మారు రూపముతోని మాయ జేయును మిమ్ము!

పిల్లనాగ్రోవినీ ప్రేమమీరగ దాల్చి
పాడుచును హరి వచ్చు పన్నుగా నిటకూ!

నా చితిని దర్శింప నందగోపాలుడే
ఆలమేపుచు వచ్చు నందాల బాలుడయి!
మేల మాడకుడమ్మ మేదినీ వల్లభుడు
మనసార బూజించి మన్ననను సేయుడీ! ॥పిల్లనా॥

ఆ రూపమే నేను అర్చించి పూజించి
మధుర గీతములతో మాధుర్య మొలికితిని!
ఏ రూపమున జూడ నా రూపు ధరియించు
ఆ రూపు ధరియించి ఆదరించును చెలులు! ॥పిల్లనా॥

బంగారు గజ్జియలు పసిడి ముకుటముతోని
ముత్యాల హారములు మురిపాలు గనరావు!
గోచితో నుండేడి గోవిందు గొలిచితిని!
చద్ది మూటుండునే చక్కనీ మూపుపై! ॥పిల్లనా॥

బాలుడని దలపకుడు! బ్రహ్మాండ మంతయును
కడుపులో నున్నట్టి కల్యాణ ధాముడే!
అట్టి రూపము జూచి యతివలారా! మీకు
మోసపోకండమ్మ! మోహినీ రూపుడూ! ॥పిల్లనా॥

హంస ధ్వని

స్మృతులొద్దు చెలులార!

స్మృతులొద్దు చెలులార! గతులొద్దు నాకూ!
నలుగురూ నవ్వంగ నగుబాటు లొద్దూ!

పాలరాళ్ళను నిలిపి బంగారు పూతలను
ఎత్తయిన భవనముల యేర్చి కూర్పగ వొద్దు!

స్మృతులొద్దు చెలులార గతులొద్దు నాకూ
నలుగురూ నవ్వంగ నగుబాటు లొద్దూ!

మీ సందు టాకులను మీ యెండు తీవెలను
కూర్చినా కుటి నాకు కువలయం బంతయును
నా పూల చిఱుతోట నా తులసి మొక్కలే
అల చైత్ర రథమంచు నలరుదును చెలులార! ॥స్మృతులొద్దు॥

మాధవుని వ్రాసినా మధుర గీతంబులే
స్మృతి యనుచు మదిదలచి గతియనుచు దలపుడీ!
మాసిపోకుండ నా మధుర గీతము లెపుడు
పాడుకొనుడోయమ్మ పంచమా రాగాన! ॥స్మృతులొద్దు॥

ఉదయ కాలములందు మదిపొంగ రాగాల
కోకిలమ్మా పాడు కొనుము కుహూ స్వరములను!
సాయ సంధ్యలయందు సప్త స్వరములలోన
తుమ్మెదలు బాడుకొను దూలుతూ నాట్యముల! ॥స్మృతులొద్దు॥

పయనమయి పోయేటి బాటసారుల కిచట
నీడ కల్పించండి నిండు శ్రమ బాయగా!
మాధవుని కీర్తనల మాధుర్య మొలికించి
మనసులను రంజించి మల్లెలను జేయుడీ! ॥స్మృతులొద్దు॥

కంది పోకండమ్మ !

కండి పోకండమ్మ! కలగుందు వదుచూ!
చిండి పోకండమ్మ చితినెక్కినా ననుచు!

మీతోని యుందు నే మీగడగ పాలలో
చేప నీటిలోన చేరియుండిన లాగు!

కండిపోకండమ్మ కలగుందు వదుచూ!
చిండిపోకండమ్మ! చితి నెక్కినా ననుచు!

కొండ కోనలలోని కోకిలా పాటలా
వినిపింపకుండ నే వినిపింతునే చెలులు!
మనసుకే వినబడును మఱి చెవుల వినబడదు!
మౌని మనసుకు దెలియు మాధవుని రూపులా! ॥చిం॥

అవతలొడ్డున నదిని యందాల రాగమున
పాటపాడిన యటుల పల్లవిని వినిపింతు!
రాగమే వినిపించు రమ్యభావ మదేదో
తెలిసినా వారికే తెల్లమగు నో చెలులు! ॥చింది॥

కొండ శిఖరముపైని గుడిలోని గంటవలె
వినిపింతునే చెలీ వినబడని నాదమున!
పూలలో దావిలా పులకింతు నందఱిని
కనిపింపనే చెలులు! కన్నులకు నిండుగా! ॥చింది!

చుక్కలా మబ్బులో సూటిగా గనబడుదు
పక్షిలా గగనాన బర్వులెత్తుచునుందు
చంద్రకిరణములాగు జాలువారుచు నుండు
అగపడను కనబడును అందఱిలో నుందు! ॥చింది॥

చితి యంటుకొన దేల ?

చితి యంటుకొన దేల చిటపట ధ్వనులా?
యగ్నిమంటలు చింది యటు నిలువవేలా ?

ఎన్నిసారులు జితిని సన్ననీ మంటలను
యంటించినను గూడ యంటుకొన దెందుకో?

చితి యంటుకొనదేల చిటపట ధ్వనులా!
యగ్నిమంటలు చింది యంటుకొనవేలా?

పంచభూతములార! పరగ మీతో గలియ
మతి నిశ్చయించితిని మధుర విరహముతోని!
నను మీలో గలుపుకొని నా చింత నెడబాపి
తీయనీ సౌఖ్యాన దేలింతు రనుకుంటి! ॥చితి॥

అగ్ని హోత్రములార! ఆరాట మంతయును
మీకు దెలియును గదా! మిగుల దెల్పగ నేల?
కృష్ణ విరహముచేత కృశియించి చితినెక్కి
మటుమాయ మవగ నే మనసులో కోరితిని! ॥చితి॥

ప్రభునాజ్ఞ లేదేమొ! విభుసంజ్ఞ కాదేమొ!
బ్రతుకింక గడపగా ప్రభునాజ్ఞ కలదేమొ!
చెలులు దుఃఖము గ్రుంగ విలయమయి పోవగా
వలదంచు బలికెడిని ప్రకృతి మాతయుగూడ! ॥చితి॥

నా స్వామి వచ్చునో! నన్నాదరించునో!
మురళి పాటను బాడి ముద్దు దగదీర్చునో!
తనపాద సన్నిధిని దగ జేర్చుకొనునేమొ!
జ్యోతిలో జ్యోతిగా ప్రీతిగూర్చునో యేమొ! ॥చితి॥

ఎన్ని దేశములందు

ఎన్ని దేశములందు నెట జరించినగూడ
జన్మభూమిని వదిలి చరియింప జాలా!

మిత్రములు బాంధవులు మిము వదలజాల నే
చితినైన బూదినై చెదిరిపోయినగూడ!

ఎన్ని దేశములందు నెట జరించినగూడ
జన్మభూమిని వదిలి చరియింపజాలా!

పంజరములో జిలుక పలు తావులకు బోయి
తిరిగి తిరిగీ చూచి తీయనీ తావులను!
మరల తన తావునకు మమతతో వచ్చినటు
నేవత్తు మిముగూడ మిత్రుల సంతసముతో! ॥ఎన్ని॥

మనిషి తన బ్రతుకుకయి మరుభూములకు బోయి
కష్టించి నష్టించి కనకమును గూర్చుకొని!
తన్మయము తోడుతను తన గూటి కొచ్చునటు
నే వత్తునే చెలులు! నిండారు మనసుతో! ॥ఎన్ని॥

కష్టాలు నష్టాలు కఠినమగు వేదనలు!
పద్మ వ్యూహములందు బడి లేచుచును గూడ!
జన్మభూమిని వదిలి చరియింప లేరుగా!
కన్నతల్లిని వదిలి కనరుగా సౌఖ్యమును! ॥ఎన్ని॥

మీ కష్టనష్టముల మీ మంచి చెడులందు
పాలుపంచూకొనెద పరగ సుఖ దుఃఖముల!
చితినెక్కి మిము బాసి చెదిరి పోవగ జాల
సర్వజీవుల యందు సర్వేశ్వరుడు గలడు! ॥ఎన్ని॥

చిగురాకు మేయండి!

చిగురాకు మేయండి! చిన్ని కోకిలలార!
తలిరాకు మేయండి! తరుణ కోకిలలూ!

చితినెక్కబోనులే మతి కుందబోకుడీ!
కొండలను కోనలను కొసరి పాడండికను!

చిగురాకు మేయండి! చిన్ని కోకిలలార!
తలిరాకు మేయండి! తరుణ కోకిలలూ!

కృష్ణ విరహమున నే కృశియించి పోవగా
నా విరహ వేదనను నలిగిపోయితి రమ్మ!
ఇందఱిని దుఃఖమున కందగా వేదనను
దండించితిని నేను ధర్మమా యిది నాకు? ॥చిగు॥

చిగురాకు మేయకను చిన్ని కోయిలలార!
వేడి కన్నీటితో వ్యథజెంద బోకండి!
మావి చిగురాకులను మమతతో మేయు డిక
చితి నెక్కుటా లేదు; మతిమారిపోయినది! ॥చిగు॥

మీతోనె నే నుండి మెలగవలె ననుచునూ
సర్వేశ్వరుని యాజ్ఞ తలపుననె స్ఫురియించె
జీవకోటికి సేవ జీవేశ్వరుని సేవ
యనుచు పలికిన మాట యంబరము ధ్వనియించె! ॥చిగు॥

నా మనసు విప్పారి నవకుంద కుసుమముగ
షట్పొదులు, పూదేనె బులకరించిన యటుల!
మాధవుడు పలికినటు మమతతో దెలిపినటు
మెఱుపువలె నా మనసు మిఱుమిట్లు గొలిపినది ॥చిగు॥

హంస ధ్వని

చివురులూ! పూవులూ!

చివురులూ! పూవులూ! చిన్నారి తీవెలూ!
చితి నెక్కుచుంటినని చిందిలుచు మీరూ!

పశుపక్షులన్నియును బరగ కన్నీటితో
కుములుచుండుట జూచి కుందినది నా మనసు!

చివురులూ! పువ్వులూ! చిన్నారి తీవెలూ!
చితినెక్కు చుంటినని చింతిలుచు మీరూ!

నా కొఱకు మీరంత నలిగి నలిగీ కలత
మఱిగి పోయిన మిమ్ము మతినెట్లు నోదార్తు?
చితినెక్కినా నన్ను జెందునా మాధవుడు?
కష్టసుఖముల యందు కలిసి చరియింతు నే! ॥చివురులూ॥

చక్కనీ చుక్కలకు చందమామకు గూడ
కబురంపుచున్నాను కలిసియుండెద ననుచు!
చల్లని గాలులకు చరియించు మబ్బులకు
కలికి కోకిలకునూ కబురంపుచున్నాను! ॥చివురులూ॥

ఉదయించు సూర్యునీ ఉవ్వెత్తు సంధ్యలను!
ప్రతిదినమువలె నాదు పాద్యమును గొనుడనుచు!
వేగుచుక్కకు జెప్పి వెదలనంపితి నిపుడె
సఖియలూ! యిక గొనుడు! శాంతినీ! సమ్మతిని! ॥చివురులూ॥

చివురులూ! పువ్వులూ! చిన్నారి తీవెలూ!
చితినెక్కు చుంటినని చింతించు మీరూ!

ఎగిరేటి పక్షులూ!

ఎగిరేటి పక్షులూ! తగ శూన్య హృదయాన
నను జూడ వచ్చితిరి నటనాలు మానీ!

చితి నెక్క మానితిని మతి మార్చుకుంటినీ!
చెన్నుగా మీతోనె చేరి యుండుదు నమ్మ!

ఎగిరేటి పక్షులూ! తగ శూన్య హృదయాన
నను జూడ వచ్చితిరి నటనాలు మానీ!

రెక్కలను ముడుచుకుని యెక్కి యేడ్వకుడమ్మ
నా శూన్య కుటిముందు నలత బొందకుడమ్మ!
జీవింతు మీకొఱకు! జీవింతు నా కొఱకు!
జీవింతు మాధవుని దీప్తిబొందే వఱకు!

నింగి నీలములోని నిలిచినా మేఘములు!
కరుణాశ్రువులతోని గగనమంతా గప్పె!
ఓదార్చి బంపు డిక వగజెంద బనిలేదు!
చితి నెక్కదని దెలిపి చిర్నగవు చిందగా!

కొలను కలువలుగూడ కుందుచును కన్నీట
మునుగుచును దేలుచును మోదమును విదనాడె!
వార్త దెలుపండమ్మ వారికిని వేగ నా
మనసు మారిన విధము మాధవుని యాజ్ఞయును

జాబిల్లి గూడ తన సఖియలగు కలువలను
ఓదార్చుచున్నాడు ఓరిమిని గూర్చుకొని!
అతనికిని దెలుపండి! యలరి నా వార్తయును
తెల్లనయి తన మనసు తెలుపు తన సఖియలకు!

తుమ్మెదల బారులూ !

తుమ్మెదల బారులూ! తూలుతూ ఝుమ్మనుచు
వనమంత తిరగండి! వన్నె లొలుకగనూ!

కంటి నీటిని మాని కలత నలతను మాని
మకరందమును ద్రావి మాధుర్య మొలకండి!

తుమ్మెదల బారులూ! తూలుతూ ఝుమ్మనుచు
వనమంత తిరగండి! వన్నె లొలుకగనూ!

చితి నెక్కి మీమనసు చింత గూర్పగ లేను!
మనసు నొవ్వగజేసి మమత ద్రెంపగ లేను!
మీతోనె నేనుందు మీరినా ప్రేమలను
కలిసి జీవించెదను కారుణ్య వాహినిని!

అచ్యుతుని విరహమున నరుగ దలచితి నిజము!
చితినిబడి విరహమును జీల్చగా దలచితిని!
ఇంతమందీ చెలుల చింతలను నే ముంచి
యరుగ జాలను సుమా! యమర లోకము కయిన!

గతమువలె జీవితపు కథ నడుపుదును సుమా!
వనదేవతలతోని వరుసగా మీతోని!
పూల మకందరమును పుష్టొదిని మేయండి!
కలువ తామరలతో కలసి మెలసుండండి!

నా పూల తోటలో నా విరుల వాసనల
అనుభవింపండమ్మ! యలరి రోజూ రోజు!
నే బాడు గీతముల నెమ్మదిని శ్రుతిగలిపి
ఆడిపాడి మదిని యానంద మొందుడీ!

జీవింతునమ్మ! నే!

జీవింతునమ్మ! నే జీవింతు నికమీద!
మాధవుని సేవలో మమత విరియగనూ!

చెలులార! మీతోని చేరి నే నుండెదను
పూవుతావులుగ యిక పుల్కరించుచు ప్రకృతి!

జీవింతునమ్మ! నే జీవింతు నికమీద
మాధవుని సేవలో మమత విరియగనూ!

రావమ్మ కిన్నెరా! రంగు మీరగ నాదు
పాటతో లీనమై పల్లవింపగ ధ్వనుల!
ముత్యాలదండలో మోదముగ దారమై
కలిసి ధ్వనియింపవే కమ్మనీ స్వనములను! ॥జీవింతు॥

రారమ్మ గజ్జియలు! రమణీయముగ నాదు
నాట్యములు నర్తించి నవ్యరీతుల గూర్చి!
విభుని పాదాల నే వేగముగ దరిజేర
గతి కల్పుడో రమ్య గాంధర్వ ధ్వనులార! ॥జీవింతు॥

రావమ్మ కోకిలా! రమ్యమగు వనవీథి
మధుర స్వనములు జింది మాధుర్య మొలుకుమా!
వంతపాటగ నాదు కాంతు యెద జేరగా
నా గీతమున నుండు నాదమయి పల్లవిగ! ॥జీవింతు॥

నా మధుర గీతమా! నా హృదయ యపరంజి
మధుర పదములతోని మాధుర్య మొలకుమా!
కంఠమున శ్రావ్యముగ కమ్మనీ భావముల
మాధవుని పయి బాడి మదిని బులకింపుమా! ॥జీవింతు॥

చితినెక్కి మాన్పితివి!

చితినెక్కి మాన్పితివి! చిరకాల ముండుమని!
మతియందు నుండుమా! మాధవా! యికనూ!

నాయాట పాటలో నా హృదయ పంజరము
చిలకవై యుండుమా చెన్నార నిలిచి!

చితినెక్కి మాన్పితివి! చిరకాల ముండుమని
మతియందు నుండుమా! మాధవా! యికనూ!

నీకు బందీని నే నాకు బందీ విపుడు
నీ మురళి నా పాట నిలిచి కలిసుండాలి!
దీపకాంతులు వెలిగి తేజరిలి నటులుగా
చందమామా దీప్తి యందముగ జారినటు! ॥చితి॥

నా చెలుల సఖియలను! నా ప్రకృతి మాతలో!
నిన్ను జూచుచునుందు నీరజాక్షా! యెపుడు!
అణువణువునను నంత నలరి యుందువు గదా!
అంతటను జూతు నిను అఖిలేశ్వరా! కృష్ణ! ॥చితి॥

చిన్ని కృష్ణుడ వంచు చేరి కొలుచుచునుందు
మధురభక్తిని బాడి మాటాడు చుందునూ!
నాట్యముల గీతముల నర్తించు చుందునూ!
సతినంచు నీవెంట సరసముగ యేతెంతు! ॥చితి॥

ఎందరో గోపికలు నిలజీవు లందఱును
కాపాడగా నీకు గలవుగద బాధ్యతలు!
నేనొక్క గోపికను! నిఖిలేశ వందనము!
కాపాడు మందఱను కలత నలతలు లేక! ॥చితి॥

బ్రతుకుపయి యాశలను

బ్రతుకు పయి యాశలను బడలినా నను మఱల
జీవింపజేసితివి జీవ జీవేశ్వరా!
అటులనే జీవింతు! నఖిలేశ్వరా! కృష్ణ!
నీవొచ్చు దనుక నను నిను జేర్చుకొనుదాక!
బ్రతుకుపయి యాశలను బడలినా నను మఱల
జీవింప జేసితివి జీవ జీవేశ్వరా!

కాంతి రేఖను జేర్చి గడదేర్తు నంటివీ
తీయనీ మురళినీ తీరుగా జేర్తువని!
ఆశ జూపించితివి! యది మరువబోకుమా!
నా మదిని నిలుచుండి నాట్యమాడగ నలయు ॥బ్రతుకుపై॥

బ్రతికినన్నాళ్ళు నా భావమున కదులుచూ
పాటగా పదముగా పరిమళింపగ వలయు!
కలత నలతలు లేక కమనీయ మధురిమల
నామదిని నిలుచుండి నాట్యమాడగ వలయు! ॥బ్రతుకుపై॥

అయిన నాదొక వినతి యాదరింపుము ప్రభూ!
మానవుల మనసులను మధురిమల నోలికింపు!
మమత సమతా ప్రేమ మాదుర్యములు శాంతి
వెల్లి విరిసేలాగు వెలయింపు యీ జగతి! ॥బ్రతుకుపై॥

మనుష లోకదే యంచు మానవత యొకటంచు
దేవుడొకడే యనుచు దివ్య స్వరూపముల!
సర్వభూతము లందు దయ దలచి మానవుని
పయినింప జేయుమా! ప్రభు నాదు విన్నపము ! ॥బ్రతుకుపై॥



నీవు కావాలి!

కిన్నెరను మ్రోగించి

కిన్నెరను మ్రోగించి కీర్తనల బాడుచును
కన్నీటి భాష్పముల కనలి యొలుకుచునూ!

నీ కోసమేకదా! నిలిచియుంటిని స్వామి!
ఆకాశ మార్గమును నలరి నే గాంచుచును!

కిన్నెరను మ్రోగించి కీర్తనల బాడుచును
కన్నీటి భాష్పముల కనలి యొలుకుచునూ!

తోటలో పూవులను దోరముగ మాలగా
నీ కొఱకు గట్టితిని నిర్మలంబగు ప్రేమ!
నీ పూజకొఱకునై నే కుటీరమునందు
వేచియుంటిని స్వామి! వేయి కన్నులతోని!

పిల్లనాగ్రోవి యా పిలుపులను వినుచుంటి!
మధురమగు స్వర్గీయ మధురిమలతోనీ!
దివ్యమౌ నీ దివ్య దీప్తితో దీపమై
కలిసిపోవాలనీ కాంక్షగద గోపాల!

దివిలోని భువిలోని దివ్య సంపదలేల?
యాచింపబోను మది యర్థింపలేనురా!
మురళి వాయించేటి ముద్దు గోపాల విను!
నీవు కావాలి! మఱి నిరసింతు నన్నిటిని!

కిన్నెరను మ్రోగించి కీర్తనల బాడుచును
కన్నీటి భాష్పముల కనలి యొలుకుచునూ!

చిగురుటాకులు మేసి

చిగురుటాకులు మేసి చిత్రముగ వనవీధి
కోకిలలు పాడినవి కూర్మి చైత్రమునా!

నీ వేణుగానమును నిఖిల! విని నా మనసు
మధుర గీతాలనూ మాధవా! పాడినది!

చిగురుటాకులు మేసి చిత్రముగ వనవీధి
కోకిలలు పాడినవి కూర్మి చైత్రమునా!

సెలయేటి గానమును జేర్చుకొని వనసీమ
పుష్పవర్షము గురిసె పొలుపుగా వనవీధి!
ఆకాశ మార్గాన యలరు తారల వోలె
ధాత్రియంతయు నిండె దగ విరులు బూచినటు!

చిలుక గోరింకలను చిన్నారి తీవెలను
ఉయ్యాల లూగినవి! సయ్యాట లాడినవి!
వన మయూరములునూ వయ్యార మొలికించి
మధుర నృత్యము జేసె మాధవా! హర్షమున!

తీయని నాపాట దీటుగా శ్రుతిలయల
కిన్నెరను మీటుచును కీర్తనల బాడినది!
ఆలసింపకు మనుచు నలరి నా గీతికయు
గోపాల రమ్మనుచు గూర్మితో బాడినది!

చిగురుటాకులు మేసి చిత్రముగ వనవీధి
కోకిలలు పాడినవి కూర్మి చైత్రమునా!

అతడు నేనూ దప్ప

అతడు నేనూ దప్ప యలరి యెవ్వరు లేరు!
అది పూల పడవ యని యలరి తెలిసినదీ!

ఎవరికిని తెలియదూ! యెపటికో తెలియదూ!
పయనించు చుంటిమి! బరగ నెచ్చటికో!

అతడు నేనూ దప్ప యలరి యెవ్వరు లేరు
అది పూల పడవయని యలరి తెలిసినదీ! ॥అతడు॥

ఏ కొండ కోనలకొ! యేగిరుల ఝరులకో!
యే సుందరంబైన అందాల దీవులకొ!
పయనించు చుంటిని బన్నుగా స్వామితో
జలధి గర్భమునందు చలియించు పడవలో! ॥అతడు॥

మురళీస్వనము లతడు మోదమున మ్రోగించు
శ్రుతిలయల బాడుదును సుందరంబగు గీతి!
ఉదయసంధ్యలు గూడ నొప్పుగా మము జూచి
యానందమున పొంగి నటుజూచు నలలందు ॥అతడు॥

స్వామి తన వొడిలోన తన్మయముగను జేర్చి
అలసిపోతి వటంచు నాత్మీయతను జూపె!
'చివరిపాటను బాడు! చిరకాల ప్రాణసఖి!'
యనుచు బలుకగ నేను ఆ పడవయాత్రలో ॥అతడు॥

నే గీతి బాడితిని నింగి నే గాంచుచును
సంధ్యకాంతుల తెరలు సరసతను నింపగా!
'పడవమాయంబగును పడతి! నీవునుగూడ!'
నీ విభుని వొడియందు నిదురబోదు వటంచు!
గగనాన పక్షులును గానమును జేసినవి! ॥అతడు॥

వీధులన్నీ దిరిగి

వీధులన్నీ దిరిగి వింతగా వొడిజాపి
యాచించినవి గావు! యోచింపు మదినీ!

ఈ మధుర గీతాలు నీ వలపు పాటలును
మదియందు మొలిచినవి మధురముగ కృష్ణా!

వీధులన్నీ దిరిగి వింతగా వొడిజాపి
యాచించినవి గావు! యోచింపు మదినీ!

కొండ కోనలయందు కోకిలల జతగూడి
నేర్చినా గీతికల నేర్పు లివి గావూ !
చిలుక గోరింకలను జేరి బహు సొగసుగా
నేర్చినా పలుకులను నెఱి బాడుటయు లేదు ! ॥వీధులన్నీ॥

అల మయూరములనూ ఆడేటి తుమ్మెదల
కలువ భామల సొగసు కాంతు లడుగగ లేదు!
రాలేటి మల్లెలా రమణీయ సొగసులను
నెలయేటి ధ్వనులనూ వలవేసి తేలేదు! ॥వీధులన్నీ॥

నా హృదయ కమలాన నయముగా వెలిసినవి!
నా హృదయ వీణలో నవనీత! బలికినవి!
మధుర భావాలతో మధురమగు పదములను
గ్రుచ్చితిని మాలగా కూర్మి నీవును మెచ్చ! ॥వీధులన్నీ॥

నింగి తారలను మఱి నెలవంక శశిరేఖ
పొందుగా నీలిమను చందమును యడుగకను
చిన్ని నా హృదయాన చిగురించు పదములను!
వన్నెలా పూదండ వనర గ్రుచ్చితి నోయి ! ॥వీధులన్నీ॥

హంస ధ్వని

కాఱుజీకటి క్రమ్మి

కాఱుజీకటి క్రమ్మి కఠినమాయెను మనసు
దారి తెలియక స్వామి తల్లడిలుచుంటి!

వెలుగురేకలు జూపి వేడుకను దయతోని
పిల్లనాగ్రోవితో ప్రీతి యెద గూర్పుమా!

కాఱుజీకటి క్రమ్మి కఠినమాయెను మనసు
దారి తెలియక స్వామి! తల్లడిలుచుంటి!

తీయనీ కలలన్ని దీరుగా వ్యర్థమై
మనసులో మధురిమలు మాయమాయెను స్వామి!
అన్నివైపుల ద్వార బంధాలు ముడివడెను
సుఖశాంతులును మఱి దూరమై పోయినవి! ॥కాఱుజీకటి॥

నా పాటలో సొగసు నలిగిపోయినదోయి
మనసులో భావాలు మఱుగు బడిపోయినవి!
ఒకమూల ముడుచుకొని వార్ధక్యమున యుంటి
కరుణా రసము జిలికి కాంక్షతో రావోయి! ॥కాఱుజీకటి॥

కట్టినా మేడలును గలిసె భూస్థలమందు
పెంచినా పూదోట కంచెగా మారినది!
తీయనీ తలపులను దీరుగా మాయమై
కమ్మనీ గానమును కాంతిలో గలిసినది! ॥కాఱుజీకటి॥

మౌనదేవత నంపి మాధుర్యమును నింపి
పసిపాపగా జేసి బరగ నర్పింపుమా!
కనుమూసి కొంచునూ కలవరము లేకుండ
నీ పాట నే వినుచు నిదురలో మునుగుదును! ॥కాఱుజీకటి॥

ఆ మధుర గీతముల

ఆ మధుర గీతముల నలరి పాడగలేను!
ఆనాటి మధురిమల నలరి చిందగలేను!

తంబురను మీటుచూ తగ నిన్ను బాడుచును
కొండకోనల నన్ని కూర్మి దిరుగలేను!

ఆ మధుర గీతముల నలరి పాడగలేను!
ఆ నాటి మధురిమల నలరి చిందగలేను!

మధుర గీతములతో మాధవా నినుబాడి
వలపు జిందగలేను వయ్యారములతోని!
గిరి శిఖరముల నెక్కి కీర్తనలతో నేను
బంధింప లేనుగా! బరగ నిను గోపాల! ॥ఆ మధుర॥

చిగురాకు వంటి నా చిన్నారి గీతములు
కఠిన మాయెను స్వామి! కలగుండు బడుచుండె!
నీవు కావలె నంచు నిత్యమును బ్రార్థించు
పలికేటి పెదవులును బాటవము దప్పినవి! ॥ఆ మధుర॥

మనసుతో నిను నిలిపి మౌనప్రార్థనలతో
ప్రీతితో నిను బాడి ప్రేమ లొలుకగలేను!
స్మృతిగోలు పోవుచును మతిదప్పుచుంటినీ
వార్థక్య దేవతయు నొడి జాపుచున్నదీ! ॥ఆ మధుర॥

మౌనదేవతకు నను మానుగా నర్పింపు!
తీయనీ స్మృతులన్ని దీరుగా మదినుంచి!
నాజ్ఞాపకము లన్ని నయముగా లిఖియించి
బంగారు పేటికను భద్రపరుపుము స్వామి! ॥ఆ మధుర॥

కొండకొమ్మన గుడిని

కొండకొమ్మన గుడిని కూర్మితో నిను బిలిచి
పాట బాడుచునుంటి పదము నీపైని!

మురళిపాటను బాడి మోదమున నను ముంచు
చిరకాల బంధములు చివురు లేయగనూ!

కొండకొమ్మన గుడిని కూర్మితో నిను బిలిచి
పాటబాడుచు నుంటి పదము నీపైనీ!

రాలినా మల్లియల రమణీయముగ గ్రుచ్చి
మాలగ్రుచ్చితినయ్య మమత జెలువారా!
చిన్నారి నీహృదిని చెన్నుగా నర్పించి
సుందరంబగు మోము జూడ నాకోర్కె! ॥కొండ॥

సంధ్యవెలుగుల లోని చక్కనీ మొలకలను
తారలను దాగున్న నరసమగు సందాల!
అలలలో దాగున్న యాణిముత్యాలతో
హారమును గూర్చితిని! అందాల గోపాల! ॥కొండ॥

మొలకనవ్వులతోని మోదమున విచ్చేసి
నాయెదుట నిలువరా! రమణీయరూపమున!
నీమురళి రవములను ముద్దుగా వినిపించి
భవబంధముల బాపు బరగ నను గలుపుకొని!

కొండకొమ్మన గుడిని కూర్మితో నిను బిలిచి
పాట బాడుచునుంటి పదము నీపైనీ!

చివరి పాటగ దలచి!

చివరి పాటగ దలచి చేర్చుకో గోపాల!
కనికరముతోని నను కరుణ వెదజల్లి!

బ్రతుకంత పాటలను బరవశించితి స్వామి
చిన్ననాటినుండి జేర్చి మదిలోపలను!

చివరిపాటగ దలచి చేర్చుకో గోపాల!
కనికరముతోని నను కరుణ వెదజల్లి!

బాల్యదశ నుండియును బరగ నిను బాడితిని
నీ పాట ఆటగా నిలిచె నా మదియందు!
పూదోటలో పూలు వికసించినట్లుగా
నా హృదిని గీతికలు నవనీత వెలసినవి! ॥చివరి॥

సర్వమును నే నొదిలి సంగీత సరళిలో
నినుపొంద దలచితిని నిర్మలంబగు మదిని!
సంగీత సరళిలో సాధనను గావించి
పాటలను బాడితిని బంగారు కంఠమున! ॥చివరి॥

వార్థక్యమును వచ్చె వన్నె చెడి గొంతులో
వ్రాయుచుంటిని ప్రభూ! వరుస దప్పుట లేదు!
మదినున్న మాధవా! మధురమగు నీ పాట
చివరి పాటగ దలచి జేర్చుకొను గోపాల! ॥చివరి॥

చివరి పాటగ దలచి జేర్చుకో గోపాల!
కనికరముతోని నను కరుణ వెదజల్లి!

నా పాట వినుటకై!

నా పాట వినుటకై నయముగా గోపాల!
వేచియుందువు గదా! వేడుకను జిందా!

పాటంచి యెందుకో బరగ మక్కువ నీకు
నను జుట్టి యుందువూ! నాథ ! తుమ్మెదవోలె!

నా పాట వినుటకై నయముగా గోపాల!
వేచి యుందువుగదా! వేడుకను జిందీ!

పంజరములో జిలుక పలుకులను నేర్చికొని
చిన్నారి రాగముల జేర్చి మృదుపదములను
నీ విరహ గీతికను నేను బాడుచునుంటి
అందుకే నను విడక నలరు చుండుట నీవు! ॥నా పాట॥

సెలయేటి జాలులో కలకలా ధ్వనులలో
తీయనీ రాగాల దీరుగా నే గూర్చి
అలపించుచునుంటి అందాల కిన్నెరను
ననుజుట్టి దిరిగెదవు నా పాట వినుచునూ! ॥నా పాట॥

జన్మజన్మలనాటి మర్మమున శ్రీకృష్ణ!
పాట నేర్చితి స్వామి బరగ నిను మురిపింప!
అంతులేనీ యాత్ర యలరి నే జేయగను
నన్నిటుల ధాత్రిలో నాథ జేసితివి గద!

నా పాట వినుటకై నయముగా గోపాల!
వేచియుందువుగదా! వేడుకను జిందా!

హంస ధ్వని

నీకు నాకున్నట్టి

నీకు నాకున్నట్టి నిలిచినా స్నేహమిది
తొలగింప లేరుగా దోరముగ పరులూ!

నామధుర యాత్రలో నయముగా జతయుండి
నను దారి నడిపెదవు నా మార్గదర్శిగా!

నీకు నాకున్నట్టి నిలిచినా స్నేహమిది
తొలగింప లేరుగా దోరముగ పరులూ!

చిట్టడవిలో గూడ చిన్నారి పూదోట
నాముందు నిలిపెదవు నయముగా కృష్ణా!
కొండకోనల యందు కోకిలల కాపుంచి
దారి జూపించెదవు దయదలచి నాపైని! ॥నీకు॥

మృత్యుముఖ మందునను మురిపమును గనబఱచి
నిత్య నూతనములను నింపు గూర్చెద వెపుడు!
మఱల నా యాత్రకును మధురిమలు గల్పించి
రాగాలతో మదిని రమ్యతను గూర్చేవు! ॥నీకు॥

ఏనాటి బంధమో! ఏనాటి చెలిమియో!
ఈ జీవికిని నీకు నిరవధిక స్నేహమా!
మోడువారిన నన్ను మోహమును కల్పించి
నీ గీతి బాడగా నియమించెదవు మఱల! ॥నీకు॥

కాంతి వెలిగించెదవు! కటిక చీకటి యందు
కంటి పాపగ నుండి కష్టాలు బాపేవు!
దుఃఖాశ్రువుల మదిని దూరమును జేసేవు
ఇంత ప్రేమెందుకో! ఇంత మమతెందుకో! ॥నీకు॥

ఈ విశ్వ గోళమును

ఈ విశ్వ గోళమును యీ ప్రపంచమునందు
నీ పాట బాడగా నే బ్రతికి యుంటి!

వివిధ శ్రుతిలయలతో విమలమౌ రాగాల
మధుర పదములతోని మనసు రంజిల్లగా!

ఈ విశ్వ గోళమున యీ ప్రపంచమునందు
నీ పాట బాడగా నే బ్రతికి యుంటి!

పను లేమియును లేవు బన్నుగా లోకాన
నే జేయవలసినవి నిజముగా కృష్ణా!
వ్యర్థమౌ నా బ్రతుకు వార్ధక్యమున యందు ॥ఈ విశ్వ॥
పాట మాత్రము బాడి పరవశంబయ్యెదను!

అందుకే పరమాత్మ! యనురాగ దీప్తితో
చందముగ గనుమోయి! చిందినా కరుణతో!
నీ సన్నిధిని నాకు నిజముగా గలదోయి
ఆనంద దీపికగ యపురూప స్థానమూ! ॥ఈ విశ్వ॥

ఆలయంబున నిన్ను నలరి పూజించేటి
యా సమయమందునా యలరి యాజ్ఞాపించు!
నీ యెదుట నిలబడి నిర్మలంబగు శ్రుతిని
పాటబాడగ నన్ను బరగ ప్రేరేపించు! ॥ఈ విశ్వ॥

ఉదయ సంధ్యలయందు మధుర శుభవేళలో
బంగారు వీణెనూ బరగ శ్రుతి జేయగా!
రమ్మనీ కబురంపు రమ్య గీతము బాడ
కమ్మనీ కంఠాన కలిపి నీతో గూడి! ॥ఈ విశ్వ॥

ఈ విశ్వగోళమున యీ ప్రపంచమునందు
నీ పాట బాడగా నే బ్రతికి యుంటి!

నీపై గల నాదు ప్రేమ

నీపై గల నాదు ప్రేమ నిండు హృదయమున దెలిపితి
యాకాశమునందు దిరుగు నలరు రాజ హంసలకును!

నీపైగల నాదు ప్రేమ నిండు హృదయమున దెలిపితి
ఆకాశమునందు దిరుగు నలరు రాజ హంసలకును!

చిన్ననాటి నుండి నీదు స్నేహ శీలినని దెలుపుచు
మన్నన గోరితి ననియును మాధుర్యము జిందితి నని!

నీపైగల నాదు ప్రేమ నిండు హృదయమున దెలిపితి
యాకాశమునందు దిరుగు నలరు రాజహంసకును!

వేడుకతో నెన్నెన్నో విమల గీతికల బాడుచు
శాశ్వత స్నేహమును గోరి సఖియగ మారితి ననుచును!

నీపైగల నాదు ప్రేమ నిండు హృదయమున దెలితిపి
యాకాశము నందు నలరు దిరుగు నలరు రాజ హంసలకును!

కన్నీళుల నొలుకుచు నే కలకల రోదన జేయుచు
ఉన్నదంత తెలిపితినీ! కన్నెవలపు నంతయునూ!

నీపై గల నాదుప్రేమ నిండు హృదయమున దెలిపితి
యాకాశమునందు దిరుగు నలరు రాజహంసలకును!

ఒక్కమాట దెలుపనీ!

ఒక్కమాట దెలుపనీ! మరొక్క పాట పాడనీ!
మనసులోని వేదన లిటు మరల మరల దెలుపనీ!
ఒక్కమాట దెలుపనీ! మరొక్క పాట పాడనీ!
మనసులోని వేదన లిటు మరల మరల దెలుపనీ!

కనులనీరు నిండినదీ! కలువపూల తెరలవలే
వెదలిరాదు నేత్రములను విలపించుచు నుందు లోనె!
ఒక్కమాట దెలుపనీ! మరొక్కపాట పాడనీ!
మనసులోని వేదన లిటు మరల మరల దెలుపనీ!

మాటరాదు గుండెలోని మధురమైన మధురగీతి!
పాడుకొనును లోలోపల! పరవశించి సుడులు దిరిగి!
ఒక్కమాట దెలుపనీ! మరొక్క పాట పాదనీ!
మనసులోని వేదన లిటు మరల మరల దెలుపనీ!

మాట పాటలోని మధుర మర్మమంత నీకు దెలియు
వేదన లిటు బాడుకొనుచు విరహ తాప మందనీ!
ఒక్కమాట దెలుపనీ మరొక్క పాట పాడనీ!
మనసులోని వేదన లిటు మరల మరల దెలుపనీ!

వయసు ముదిరిన దిపుడు!

వయసు ముదిరిన దిపుడు వయ్యారి తనమంత
మనసులో మార్దవము మాయమై పోయినది!

అధరమున గీతి మఱి యాట లాడుట లేదు
మదిలోన యేమేమొ మాటాడుచున్నదీ!

వయసు ముదిరిన దిపుడు వయ్యారి తనమంత
మనసులో మార్దవము మాయమై పోయినది!

నీ మురళి వాహినిని నేను పరుగులు దీసి,
అలనాటి సరిగమలు నాడి పాడగ లేను!
హేమంత ఋతువులా మోమంత వికసింప
పుష్పవాటిక యందు బొలుపు గులుకగ లేను! ॥వయసు॥

వార్ధక్యమును జిందె వన్నెలా మురళితో
నిలిచి బాడగలేను నీరజాక్షా! వినుము!
మనసులో నున్న నా మధురమౌ గీతికయు
పెదవులను విడివడియు బ్రీతి వెడలుట లేదు! ॥వయసు॥

ధాత్రి యందలి జనులు దగ విస్తుపోదురని
మనసు నొచ్చుట లేద? మాధవా! నీ కిపుడు?
ఆనంద గ్రంథి యెపు డలవారు నను కొంటి!
ఈ రీతి విడివడుట విధి నిర్ణయం బేమొ!

వయసు ముదిరిన దిపుడు వయ్యారి తనమంత
మనసులో మార్దవము మాయమై పోయినది!

పాడేటి పాటనూ !

పాడేటి పాటనూ పరగ యాపకుమయ్య !
చేసేటి పూజలను తెలగి నిలుపకుమా!

నీమీది భక్తినీ నిలిచి యుండేలాగు
పరమాత్మ జేయుమా బరగ నను దయ దలచి!

పాడేటి పాటనూ పరగ యాపకుమయ్య!
చేసేటి పూజలను తెలనీ నిలుపకుమా!

పాటయే నాభక్తి! పాటయే నారక్తి
పాటయే పరమాత్మ! బరగ నాపూజా!
పాట బాడక నేను బ్రతుకజాలను కృష్ణ!
పాటయే వూపిరీ బరగ నా శ్వాసయును! ॥పాడేటి॥

భక్తి కీర్తన లేని బరగ జీవిత మేల?
రాగ మాధురిలేని రమ్యమగు తనువేల ?
చిగురు పూవులులేని చిత్రమగు లతలేల?
మానవత్వము లేని మనిషి బ్రతుకేలా? ॥పాడేటి॥

నాహృదయ సదనమున నవరత్న పీఠిపై
అధివసించితివయ్య! అందాలు జిందుచును!
మధుర గీతిక నేను మధురిమలు జిందగా
వినిపించు చుంటినీ విమల పూజలతోని! ॥పాడేటి॥

భక్తి కీర్తన తోని భవ్యమగు నీహృదిని
ఆరాటబడుచుంటి! యఱరి గలియగ స్వామి!
పూర్ణమగు నీ జ్యోతి పొలుపుగా గీతితో
కలిసిపోవుదునయ్య కమనీయ దీపమై! ॥పాడేటి॥

నీ మురళీ రవములో

నీ మురళీరవములో నిలువనీ గోపాల!
నాభక్తి వినతులను నయముగా వినుమా!

ఇంత వలపెందుకో! యింత మనసెందుకో!
క్షణమాగలేను గద! సరసతను నువు లేక!

నీ మురళీరవములో నిలువనీ గోపాల
నాభక్తి వినతులను నయముగా వినుమా!

మంచుపొగ వలె నాదు మది విరహమును విరిసె
ఆకాశమంతటను నావరించిన రీతి!
మనసిచ్చి మాటాడు మది తాపమును బాపు!
తీయనీ నీమురళి దీరుగా వినిపింపు! ॥నీమురళి॥

పయనించు చుంటివి బరగ ముందుగ నీవు
వెనుక వచ్చుచునుంటి విమలమగు భక్తితో!
నీయడుగు జాడలను నేను పూవులువేసి
కదలివచ్చుచు నుంటి కమ్మనీ రాగాల! ॥నీ మురళి॥

పడవ నడిపేవాడ! పయనించు నేస్తమా!
తీరమున నున్న నను జేర్చు గమ్యము జేర!
కుందమాలను నదిని కూర్మితో వేసితిని
అందుకొని గుర్తింపు నలరి నా ప్రేమలను!

నీ మురళీ రవములో నిలువనీ గోపాల!
నాభక్తి వినతులను నయముగా వినుమా!

కథలోని పాత్రలా

కథలోని పాత్రలా కన్నీరు నొలుకుచును
కిన్నెరను బాడుచును వన్నె లొలికితినీ!

నీ మురళి బాడి నను నిండైన హృదయాన
లాలింతువని దలచి లీలగా దలచితిని!

కథలోని పాత్రలో కన్నీరు నొలుకుచును
కిన్నెరను బాడుచును వన్నె లొలికితినీ!

బంధు మిత్రులు గలరు బాంధవులు గలరు మఱి
దూరముగ నుండి మఱి దోసముల నెంచెదరు!
అపహాస్యమును జేసి యాదరింపక వారు
చిన్నిజూపును జూచి చిత్రముగ నవ్వేరు! ॥కథలోని॥

నావెంట గోపాల! నడిచి బహుదూరంబు
కిలా కిలా నవ్వుచును కీర్తనల వినుచును!
నీప్రేమ యెట్టిదో యూహింపలేను గద!
అడుగడుగునను నన్ను నాదరించేవూ! ॥కథలోని॥

బిలువకను బోయినను బిలిచినట్లుంది!
చూడకను బోయినను జూచినట్లుంది!
తీయనీ నీ ప్రేమ దీరుగా వర్షించి
నన్ను వాత్సల్యమున నయముగా జూచేవు!

కథలోని పాత్రలా కన్నీరు నొలుకుచును
కిన్నెరను బాడుచును వన్నె లొలికితినీ!

శిథిలమాయెను మనసు

శిధిల మాయెను మనసు! జీర్ణమాయెను తనువు!
మధురిమలు గీతిలో మాయమై పోయే!

ప్రేమార్ద్ర భావములు పిగిలిపోయెను గదా!
నన్నెందు కుంచితివి? నాథ! యీ విశ్వమున?

శిధిలమాయెను మనసు! జీర్ణమాయెను తనువు!
మధురిమలు గీతిలో మాయమై పోయే!

పిలిచి పిలిచీ నాదు ప్రేమగీతము గూడ
పరుసదప్పి తనదు వన్నెమాసినదీ!
మధుర పదములు గూడ మటుమాయమై పోయె
లయ దప్పినది స్వామి రమ్య గీతమునందు! ॥శిధిల॥

సుకుమారమైన నా సుందరంబగు గళము
అడుగంటి పోయినది యతి విచిత్రముతోని!
రాగ బంధురమైన రమణీయ గీతిలో
లయ తాళములు దప్పె లాలిత్యమును మానె! ॥శిధిల॥

పాడినా గీతికల ప్రణయమిది యికచాలు!
లయ తాళ రాగాల నాట్యమది యికచాలు!
కనులు మూసీ నన్ను కమనీయ వెన్నెలల
ఆరనీ నాజ్యోతి హారతిగ గైకొనుము!

శిధిల మాయెను మనసు! జీర్ణమాయెను తనువు.
మధురిమలు గీతిలో మాయమై పోయే!

ఇక నిన్ను గీతితో!

ఇక నిన్ను గీతితో నింపుగా బిలువలే!
తీయనీ రాగాల తేనె లొలుకనులే!

రమ్మనీ నిను బిలిచి రమణీయ రాగాల
రాగమాలిక బాడి రవలు జేయనులే!

ఇక నన్ను గీతితో నింపుగా బిలువలే!
తీయనీ రాగాల తేనె లొలకనులే!

దోసిలిని పూవులను దోరముగ దెచ్చితిని!
వనవీథి యందుగల వన్నె వన్నెల పూలు!
అర్పింపనీ నీదు అమల పాదములందు
తుది కోర్కె దీర్పుమా! మది శాంతి నిలుపుమా! ॥ఇక॥

పాడుచుంటిని స్వామి! బాల్య దశ నుండియును
రక్షింపుమని నిన్ను రమ్య భావముతోని!
చివరి గీతిక యిదీ! శిక్షింపు! రక్షింపు!
మనసునందున గలుగు మధురాతి గీతమును! ॥ఇక॥

శాంతి సదనమునందు కాంతిలో ననుగలుపు
అమ్మ పాదములందు నర్పింపుమా! నన్ను!
రమ్య గీతమును విని రమణీయ భావమున
నీలోన జేర్చుకొను! నిర్మలంబగు జ్యోతి!

ఇక నిన్ను గీతితో నింపుగా బిలువలే!
తీయనీ రాగాల తేనె లొలుకనులే!

ఎన్నియో కోరికలు!

ఎన్నియో కోరికలు! ఎన్నియో యీశ్వరా!
నిన్ను నే గలియగా నెమ్మనము దలచితివి!

దయ జూపి స్వప్నమున దర్శనం బిచ్చితివి!
పలుకు బలుకగ లేదు జారవశ్యము జింద!

ఎన్నియో కోరికలు! ఎన్నియో యీశ్వరా!
నిన్ను నే గలియగా నెమ్మనము దలచితిని!

కొండలను కోనలను గోర్కె నే స్వప్నమున
పయనించితిని స్వామి! బరగ నిను కనుగొనగ
లోతయిన బావినీ లోల! నే కనుగొంటి!
కలువ తామర పూలు కమ్మనీ వాసనలు! ॥ఎన్నియో॥

ఆ దిగుడు బావిలో నలరి నే దిగుచుండ
ఒకవైపు గనబడెను నౌనర శ్రీ గణపతియు!
పార్వతీ దేవితో పరమేశ్వరా! నీవు
శిల్పముల వలె నిలిచి శ్రీ కరుణ జిందుచును! ॥ఎన్నియో॥

మాటాడవలె నేను మఱి యత్నమును జేసి
మాటమంతీ లేక మౌనమున మునిగితిని!
నా స్వప్న స్పందనలు నయముగా దెలియునూ!
నే దెలుపగా నేల? నిఖిలమును విడమఱచి?

ఎన్నియో కోరికలు! ఎన్నియో యీశ్వరా!
నిన్ను నే గలియగా నెమ్మనము దలచితిని!

హంస ధ్వని.

నా చిన్ని తంబురను

నా చిన్ని తంబురను నయముగా మీటుచూ
పాటబాడుచు నుంటి బయనించుచూ నేను!

ఎచట కని ప్రశ్నింప యెవరైన దారిలో
శాంతి ద్వారమునకని సరసతను దెలుపుదును!

నా చిన్ని తంబురను నయముగా మీటుచూ
పాటబాడుచు నేను బయనించుచుంటి!

అలసిపోయిన నన్ను నాదరింపగ నేమొ!
ఆటపాటలతోని యందాల బాలకుడు!
మురళిజేతను దాల్చి మోదమున నవ్వుతూ
నను బలుకరించెనూ! నవనీత హృదయమున! ॥నా చిన్ని॥

పాలు పెరుగులు దెచ్చి బన్నుగా నా కొసగి
ఆకలిని పోగొట్టి యలసటను దీర్చి మఱి!
మఱల బాడుమటంచు మంజులంబగు గీతి!
పాడించుకొని వినెను బరవశంబుగ నతడు ॥నా చిన్ని॥

శాంతి దేవతకు మఱి సత్యముగ వినుచుంటి!
పాటంటె ఇష్టమట! బరగ నే వింటినీ!
విశ్రాంతి గైకొనుము! వేగబోదువుగాని
చల్లనీ తరునీడ శ్రాంతిగొను బధికుడా! ॥నా చిన్ని॥

విశ్రాంతి గైకొంటి! విమల తరు నీడలో
లేచి చూడగ నచట లేదు గద! బాలకుడు!
దూరముగ కోకిలా తీరముగ బాడినది!
మఱల నా తంబురయు మధురముగ బాడినది! ॥నా చిన్ని॥

మఱచి పోవగలేదు!

మఱచి పోవగలేదు! మాధవా! నిన్నెపుడు
నీ పాట! నీ యాట! నీ మధుర గీతమును!

కలయందు నీ రూపు గనుల చూచునందు!
నిదురలో నీ పేరు నిలుపుదును పెదవులను!

మఱచి పోవగలేదు! మాధవా నిన్నెపుడు
నీ పాట! నీ యాట! నీ మధుర గీతమును!

ఎన్నెన్ని పాటలను వేడుకను బాడితిని!
తంబురను మీటుచును దగ నిన్ను దలచుచును!
మనసు పొరలందు గను! మాధవా! నా గళము
నిన్ను బాడుచునుండు నిర్మలంబగు భక్తి! ॥మఱచి॥

కోకిలకు పాటెవరు కూర్మితో నేర్పిరో!
చిలుకమ్మలకు పలుకు చిందగా నేర్పిరో!
తుమ్మెదకు నాట్యాలు తూలగా నేర్పిరో
నా కెవరు నేర్పిరో నవనీత! నీ పాట! ॥మఱచి॥

నీవు నా కిచ్చినా నిర్మలంబగు గీతి!
మనసులో బాడుచును మఱల మఱలను నేను
కలలలో నిదురలో కమ్మనీ వెన్నెలల
మధుర గానమును నే మఱువకను బాడుదును! ॥మఱచి॥

మఱచి పోవగలేదు! మాధవా! నిన్నెపుడు
నీ పాట! నీ యాట! నీ మధుర గీతమును!

అంతులేని యాత్ర!

అంతులేని యాత్ర! యలరి జేయుచునుంటి
నను జేర్ప గమ్యమును నాథ! శ్రీగోపాల!

నీ పాద పద్మముల నే గాంచ గోరికను
కొండ కోనలయందు గోరి దిరుగుచునుంటి

అంతులేని యాత్ర! యలరి జేయుచునుంటి
నను జేర్ప గమ్యమును! నాథ శ్రీగోపాల!

చిగురాకు జొంపముల చిన్నారి పూవులను
కోకిలల రాగాల కూర్మి వెదుకుచునుంటి
నీటిపక్షులు జేయు నిర్మలంబగు ధ్వనుల
నీరూపు కనుగొనగ నిలిచి జూచుచు నుంటి! ॥అంతులేని॥

మఱుభూములందునను మైదానముల యందు
మబ్బులను జిందేటి మహనీయ కాంతులను!
నీటి పక్షులజిందు నిర్మలంబగు ధ్వనుల
నీరూపు కనుగొనగ నిలిచి జూచుచునుంటి ॥అంతులేని॥

యాత్ర ముగియించి నను నాత్రమున దరిజేర్చి
మఱు జన్మలేకుండ మమత జూపింపుమా!
శాంతిమాతకు నన్ను సరసతను నర్పించి
నా వ్యధను దీర్పుమా! నవనీత శ్రీకృష్ణ!

అంతులేని యాత్ర! యలరి జేయుచునుంటి
నను జేర్చ గమ్యమును నాథ! శ్రీగోపాల!

హృదయ తంత్రుల నన్ని

హృదయ తంత్రుల నన్ని సదయ నే మీటుతూ
వీధులన్నీ దిరిగి వేదనల జిందితిని!

నీ మురళి నాదములు నా నిండు స్వరములను
జతజేసి పాడగా మతిలోని కాంక్ష!

హృదయ తంత్రులనన్ని సదయ! నే మీటుతూ
వీధులన్నీ దిరిగి వేదనల జిందితిని!

ఈ విశ్వ వీధులను నీ ప్రకృతి యందాల
యాకొండ కోనలను నీ ఝరుల తెరలలో!
పాటపాడితిని గద! పరవశముగా నిలిచి
గంభీర కంఠమున గాన మొనరించితిని! ॥హృదయ॥

జాలి కరుణలు రెండు జతగ నే నొనరించి
కన్నీరు దొలుకగా కమ్మనీ గీతికను!
పాడితిని గద స్వామి పారవశ్యము జింద
రావేమి మురళితో రమ్య నాదముతోని! ॥హృదయ॥

నీ మురళి నాదాన నిఖిల! నే పాడుతూ
చిరకాల విరహమును దెలుపుతూ గీతితో!
కనులు మూసీ నీదు కమ్మనీ స్వరములను
గలిసిపోవాలనీ కాంక్ష! శ్రీగోపాల!

హృదయ తంత్రులనన్ని సదయ! నే మీటుతూ
వీధులన్నీ దిరిగి వేదనల జిందితిని!

చిన్నారి నా గళము

చిన్నారి నా గళము చిగురించి నపుడే
మధురమౌ నీమురళి మదిని విన్నపుడే!

ఆర్పించితిని స్వామి! యలరి నా గీతమును!
నాత్మార్పణం బనుచు నఖిలేశ యపుడే!

చిన్నారి నా గళము చిగురించి నపుడే
మధురమౌ నీమురళి మదిని విన్నపుడే!

లోకరీతుల నన్ని లోలతల విడనాడి
ఆటపాటల రుచుల నన్నిదిని నే వొదిలి!
బంధువుల నటుద్రోసి బరువు బాధ్యత లొదిలి
నీమురళి గానమున లీనమై పోతినీ! ॥చిన్నారి॥

పాడినా మురళికీ పాటలెన్నో బాడి
నిర్మలానందమును నేను బొందితి గదా!
మురళి వాయించితివి! మోదమున పాటలకు
ఆల గోటి పాటలా యందాలు వెలసినవి! ॥చిన్నారి॥

గతితప్పె గళమందు కమ్మనీ శ్రుతిలయలు
నాదమున దప్పినవి నవ్యతలు మాసినవి
అయిన గూడను కృష్ణ! యామధురభావాలు
మనసు మందిరమందు మాటాడు చున్నవీ!

చిన్నారి నా గళము చిగురించి నపుడే
మధురమౌ నీమురళి మదిని విన్నపుడే!

కొండకొమ్మన గలుగు

కొండకొమ్మన గలుగు కోవెలను నిలిచినా
చిన్ని కృష్ణా! నన్ను జేర బిలుచుచునూ!

మురళి నూదుచు నన్ను మోదమున రమ్మనమనుచు
రద్ది వేయుట దగున? రాత్రిగద! గోపాల!

కొండకొమ్మన గలుగు కోవెలను నిలిచినా
చిన్ని కృష్ణా! నన్ను జేరబిలుచుచునూ!

ఒక్కొక్క యడుగునూ చొక్కముగ వేయుచును
బయనించుచుంటినీ బరగ నీ సన్నిధికి!
బంధు మిత్రులుగూడ బరగ వలదన్ననూ
మురళి లోలుని నేను మోదముగ విడువనని! ||కొండ||

కొండ చిట్టడవినీ బండలన్నీ దాటి,
అడవి సెలయేఱులను నటుదాటి యిటుదాటి,
నీ కోవెలకు దాపు జేర వచ్చితినయ్యా
మనసులో బాడుతూ మధురమగు గీతికను! ||కొండ||

నడచివచ్చితివి గద! నవనీత నీవునూ!
చేత మురళిని దాల్చి తీయగా నవ్వుతూ!
అందమగు నాగీతి యాదరముతోని విని
నీ హృదయమున దాల్పు నిండు పూ మాలగా!

కొండకొమ్మన గలుగు కోవెలను నిలిచినా
చిన్ని కృష్ణా! నన్ను జేర బిలుచుచునూ!

నీ కార్యముల నన్ని

నీ కార్యముల నన్ని నిండయిన మనసుతో
పూర్తి జేసితిగదా పూర్ణపురుషా నేను!

అలసత్వమును లేక యాడంబరములేక
పనులన్ని నెరవేర్చి పాలించితివి గదా!

నీ కార్యముల నన్ని నిండయిన మనసుతో
పూర్తి జేసితిగదా! పూర్ణపురుషా! నేను!

ఉద్యోగ ధర్మముల యీశ్వరు కనుకూలేక
ధర్మదృష్టిని నేను దగ పూర్తి జేసితిని!
వెన్నెలను జీకటిని వేఱు భావములేక
వికసించి కలువలా విమలతను జెందినితి! ॥నీకార్యముల॥

మొరటువారల యెదుట మోకరింపగ లేదు!
సాధుపురుషులతోని దగ స్నేహ మొనరించి
నీతి ధర్మములతో నీ పూజలను జేసి
మధుర కవితను నేను మదిని బొందితిస్వామి! ॥నీకార్యముల॥

వయసు ముదిరిన గూడ వన్నెలా నీ కవిత
నన్ను విడుచుటలేదు నయముగా గోపాల!
వెన్నపూసా వంటి తియ్యనీ నా మనసు
మురళితో జేర్చుకొను మోదమున ప్రేమతో!

నీ కార్యముల నన్ని నిండయిన మనసుతో
పూర్తి జేసితివిగద! పూర్ణపురుషా నేను!

వాసంత ఋతువులా

వాసంత ఋతువులా వన్నెలొలుగ నిమ్ము!
మనసులో మధురిమలు మసలనీ! గొపాల!

సంకుచిత భావాలు సర్వమును హరియించి
మనసు నిర్మలముగా మమత శాంతిని నింపు!

వాసంత ఋతువులా వన్నెలొలుకగ నిమ్ము!
మనసు నిర్మలముగా మమత శాంతిని నింపు!

సకల సుఖదుఃఖాల సరసతను గ్రహియించి
నిండు హృదయముతోని దండిగా బ్రతకనీ!
సహ యాత్రికులతోని సానుభూతిని జూపు
తీయనీ ప్రేమలను దేనె లొలుకగ జేయి! ॥వాసంత॥

సేవలో నాబ్రదుకు స్థిరశాంతులను బొంది
దీన హీనుల యందు దీనత్వమును జూపి,
ఆదరించే బలము నాత్మీయ శక్తినీ
కనికరించీ ప్రభూ! కరుణతో దయసేయి! ॥వాసంత॥

కనులలో కరుణయును కరములను సత్తువయు
మనసులో మమతయును మదురతలు గలుగగా!
నీ దారి నడిచేటి నీతివంతులతోని
సాదు సజ్జనులతో సాంగత్యమును నిమ్ము!

వాసంత ఋతువులా వన్నెలొలుకగ నిమ్ము!
మనసులో మధురిమలు మసలనీ! గోపాల!

నా మధుర గీతికిని !

నా మధుర గీతికిని నాథ! నీ మురళికిని
బంధ మే నాటిదో! బన్నుగా గోపాల!

లోకజను లందఱును లోలతను గుర్తించి
తాళిగట్టిరి గదా! దగను రెండింటికి!

నా మధుర గీతికిని నాథ! నీ మురళికిని
బంధ మేనాటిదో! బన్నుగా గోపాల!

చంద్ర సూర్యులు మఱియు సాంద్రమగు హరివిల్లు
తొలికారు మేఘమును దోరంపు జుక్కలును!
కోకిలలు తుమ్మెదలు కొలనిలో దామరలు!
అడవిలో దిరుగాడు నల లేళ్ళు సాక్షులూ! ॥నా మధుర॥

ఉదయ సంధ్యాసతియు ఒప్పుగా దావచ్చి
కుంకుమలు బోసినది కుదురుగా పైపైని
నల్లకలువలు వచ్చి నయముగా గాటుకను
దిద్దినది కమలంబు నద్దినది తిలకంబు! ॥నా మధుర॥

నవ్వి పోరా కృష్ణ! నగుబాటు నీకు గద!
నన్నిటుల వదిలి మఱి చెన్నుగా బోయితివి!
మురళి నటుగొని పోవ మోదమా! శ్రీకృష్ణ!
నా గీతికయు నిలను నలగిపోతున్నదీ!

నా మధుర గీతికిని! నాథ! నీ మురళికిని
బంధ మేనాటిదో బన్నుగా గోపాల!

అంతులేని యాత్ర !

అంతులేనీ యాత్ర యాగిపోయే దెపుడొ!
నీ హృదయ మందిరము నే జేరు టెపుడో!

ఓ ప్రభూ! నీ నామ మోంకార నాదమున
మాయమైపోయి నా మమత దీరె దెపుడొ?

అంతులేని యాత్ర యాగిపోయే దెపుడొ
నీ హృదయ మందిరము నే జేరు టెపుడో!

పసితనము నందునే పాల మనసున నీవు
అవతరించితివి గద! ఆడించితివి గదా!
చిన్ని చిన్ని కథలతో చిన్నారి పాటలను
మనసులో నిలిచితివి మాధవా నిజము గదు! ॥అంతు॥

నీ చరితలను వినుచు నీ పాటలను వినుచు
నీ నామ స్మరణతో నిండు మనసుంచితిని!
హరిదాసులను భక్తి యాత్మలో పూజించి
దినములన్ని గడిపి తేజస్సు నందితిని ॥అంతు॥

అన్ని వొదిలీ నిన్ను ఆత్మార్పణంబనుచు
సకల మర్పించితిని స్వామిగా నిను దలచి!
కనిపించుటయుగాదు కమనీయ ప్రేమతో
నీయందు గలుపుకొను నీరాజనముగాగ!

అంతులేనీ యాత్ర యాగిపోయే దెపుడొ!
నీ హృదయ మందిరము నే జేరు టెపుడో!

మోహమున బాడినా

మోహమున బాడినా ముద్దు గీతిక లన్ని
చాలవా? శ్రీకృష్ణ! సఖియగా మాఱీ!

తీవెలను మీటుచూ తీయనీ రాగాల
దిశలన్ని దిరిగితిని! తీరనీ కాంక్షతో.

మోహమున బాడినా ముద్దు గీతికలన్ని
చాలవా? శ్రీకృష్ణ! సఖియగా మాఱీ!

కోకిలలు వెన్నాడె! కూర్మి పాటను వినగ
చిలుక గోరింకలును చిత్రముగ వెన్నాడె!
తుమ్మెదలు దూలుతూ తూలి నాట్యముజేసె
నాట్యవేదిక యాయె! నవనీత నా వెనుక! ॥మోహమున॥

పాటలో వేదనను బరగ వినలేవు గద!
పదములను గల బరువు భారమెఱుగవు గదా!
హృదయ స్పందనల రమణీయ వేదనను
మనసునందున దలచి మమత జూపవుగదా! ॥మోహమున॥

అంతులేనీ యాత్ర యంత ముందింపగా
కాంతిలేని బ్రతుకు శాంతి చిలికింపగా!
నీమురళి నాదమున మునిగి తేలాలని నేను
దివ్యకిరణము నంచు దీప్తిజెందగ కాంక్ష!

మోహమున బాడినా ముద్దు గీతికలన్ని
చాలవా? శ్రీకృష్ణ! సఖియగా మాఱీ?

నీకు నాకు గల వలపులు

నీకు నాకు గల వలపులు నిరతము నిటు సాగనీ!

విడిపోవని బంధముగా
జడివానగ శాశ్వతమూ!

నీకు నాకు గల వలపులు నిరతము నిటు సాగనీ!
విడిపోవని బంధముగా జడివానగ శాశ్వతమూ!

ఈ వసంత చైత్రములో నీయనంత మధురిమలో
అడుగడుగున యందాలే యగుపించుచు నుండు సఖా!

నీకు నాకు గల వలపులు నిరతము నిటుసాగనీ!
విడిపోవని బంధముగా జడివానగ శాశ్వతమూ!

కోకిలమ్మ పాటలుగా కోవెలలో ధ్వనులవలే
మన వలపులు పూచినవీ! మధుమాసపు మల్లెవలే

నీకు నాకు గల వలపులు నిరతము నిటుసాగనీ!
విడిపోవని బంధముగా జడివానగ శాశ్వతమూ!

సననన్నని పూరెమ్మలు జల్లున ధరణిని బడగా
కమ్మని సుఖవాయువులే జిమ్మున యంతట నిండగ!

నీకు నాకు గల వలపులు నిరతము నిటు సాగనీ!
విడిపోవని బంధముగా జడివానగ శాశ్వతమూ!

జీవితాకాశాన

జీవితాకాశాన జీర్ణమాయెను ప్రొద్దు!
బ్రతుకులో చీకట్లు బయలువెడలినవీ!

వెలుగురేఖలు మాసి వెన్నెలలు దూరమై
గాంఢాంధకారమే కనులలో వెలసినది!

జీవితాకాశాన జీర్ణమాయెను ప్రొద్దు
బ్రతుకులో జీకట్లు బయలు వెడలినవీ!

బ్రతుకంత నీ కొఱకు బ్రబలమౌ కాంక్షతో
ఎదురుతెన్నులు గాంచి వేసారిపోతినీ!
పాటలెన్నో పాడి పరవశము జెందితిని
ఆనంద వార్ధిలో నలరారితిని స్వామి! ॥జీవితాకాశాన॥

కొండలను కోనలను కూర్మి యేకాంతమున
తంబురను మీటుతూ తగ నిన్ను బాడితిని!
అలమయూరికి వోలె ఆనంద సీమలో
రమణీయ నృత్యాలు నాథ! నే జేసితిని! ॥జీవితాకాశాన॥

ఆ గాన నృత్యములు నలరి జేయగలేను
మనసునందున ప్రభూ! మాసిపోయిన విపుడు!
కనులలో నిలిచినది కమనీయమైన నీ
సుందరంబగు మోము అందాలు జిందుచూ! ॥జీవితాకాశాన॥

నను జేర్చుకొనుటకే నల్లనీ కాటుకల
బంపుచున్నావనుచు భావించుచుంటినీ!
శాంతిగీతముగూడ సరసతను పెదవులను
బ్రతుకింక చాలు నని పాడుచున్నది స్వామి! ॥జీవితాకాశాన॥

పశ్చిమాకాశాన

పశ్చిమాకాశాన పండినవి కుంకుమలు!
విరబూసినవి స్వామి! విమల కాంతులతో!

రవి యస్తమించెనూ రమ్యనీరధి యందు
గగనమంతయుగూడ కాఱుచీకటి గ్రమ్మె!

పశ్చిమాకాశాన పండినవి కుంకుమలు!
విరబూసినవి స్వామి! విమల కాంతులతో!

కమలములు సరసిలో కాంతులను దప్పినవి
కలువభామలు విరిసి కాంతులే జిందినవి!
నీటిపక్షులుగూడ నీరవ ధ్వనులతో
పాడుచున్నవి స్వామి! పారవశ్యము దప్పి! ॥పశ్చిమాకాశాన॥

తారలాకాశాన దగ తొంగి జూచుచును
చందమామను గాంచ చలియించుచున్నవి!
కాంతి దప్పిన పృథివి కాఱుచీకటి గ్రమ్మి
శోకించుచున్నదీ శోచనీయ స్థితిని! ॥పశ్చిమాకాశాన॥

గీతిబాడుచు నాదు మది బండబాఱినది
బంగారు వీణయును బరువుగా దోచె మది!
వాసంతి గీతియును వన్నెలన్ని డప్పి
కఠినస్వరము లవేవొ కంఠమున వెడలినవి! ॥పశ్చిమాకాశాన॥

అలసిపోతిని స్వామి! యలరి నీలో కలియ
కొండ కోనల నన్ని కూర్మి వెదికితినీ!
చరమగీత మిదేమొ! చాలులే పరమాత్మ!
నీవాడిని జేర్చుకొను! నిలిపెదను నా పాట! ॥పశ్చిమాకాశాన॥

నా హృదయ సదనమున

నా హృదయ సదనమున నాపూల తోటలో
మాల గట్టితినోయి! మహనీయ రుచులా!

ఎన్నెన్నో భావాల నింపుగా నిను దలచి
తీయనీ పదములను దీరుగా గూర్చితిని!

నాహృదయ సదనమున నాపూలతోటలో
మాల గట్టితి నోయి! మహనీయ రుచులా!

ఒకవైపు కోకిలలు వరుసగా రాగాలు
పాడుచున్నవి స్వామి! పరవశము జెందీ!
చిలుక గోరింకలును జిత్రముగ తరులపై
మాటాడుచున్నవీ మధురమగు ధ్వనులతో! ॥నా హృదయ॥

మనసులో భావాలు మంచు బిందువులవలె
కనులలో నుండి మఱి కదిలి వచ్చుచునుండె!
నినుగూర్చి భావించి నినుగూర్చి చింతించి
బేర్చుచుంటిని స్వామి! చినిచిన్ని పూవులను ॥నా హృదయ॥

నీరాక కొఱకునై నిండయిన మనసుతో
దారి జూచుచు నుంటి దగ మాల నర్పింప!
జన్మజన్మలనాటి బంధమిది పరమాత్మ!
నా పూలమాలనూ నయముగా గైకొనుము! ॥నా హృదయ॥

మురళితో రారమ్మ! మోదమున దయతోని
మధుర స్వనములతోని మధురిమలు జిందగా!
కనులార గాంచెదను! కమ్మనీ నీ రూపు
చెవులార వింటునూ జెలిగి నీ మురళినీ! ॥నా హృదయ॥

నువ్వు కావాలనీ

నువ్వు కావాలనీ! నిన్ను జేరాలనీ!
మనసు కోరిక యిదీ! మాధవా! ఎల్లపుడు!

కనిపింపకను నీవు కాపాడకున్ననూ
నీ వాడిని జేరగా నిఖిల నా యాకాంక్ష!

నువ్వు కావాలనీ! నిన్ను జేరాలనీ!
మనసు కోరిక యిదీ! మాధవా! యెల్లపుడు!

అందాల రాగాల నలరేటి మురళితో
చందాల నా గీతి సఖ్యతను జూపుచును!
నాట్యమాడాలనీ నవ్యతల జిందుచును
పాటపాడాలనీ బరగ నా కాంక్షా! ॥నువ్వు॥

పయనింతు శ్రీకృష్ణ బరగ నిను జేరగా
కొండలను కోనలను కోరికను గిరి గుహలు!
ఎవరులేనట్టి యా యేకాంత భూములను
నిను వెదుకుదును స్వామి నిరవధిక మగు ప్రేమ! ॥నువ్వు॥

ఎట నుందువో కృష్ణ! యేతావు నుందువో!
అంత వెదుకుదుస్వామి! యంకితంబై నేను!
అలసి సొలసిపోను! అందాల యాత్రలో
పాట నాపను స్వామి! బన్నుగా నిను జేర!

నువ్వు కావాలనీ! నిన్ను జేరాలనీ
మనసు కోరిక యిదీ! మాధవా! యెల్లపుడు!

అంతులేనీ యాత్ర!

అంతులేనీ యాత్ర! అది యేమి మాయయో!
చెంతజేరము గదా! చిరకాల పరిచితులము!

బాటలో నీడగా బయనించు చుందువూ!
నీటిలో ఛాయగా నిలిచియుందువు కృష్ణ!

అంతులేనీ యాత్ర! అదియేమి మాయయో
చెంత జేరముగదా! చిరకాల పరిచితులము!

మురళినూదుచు నీవు ముద్దుగా బోయెదవు
వెనుక నే బాడుచును వేడుకను నరిగెదను!
అగుచును నచటచట నలసటను దీర్చుచూ
నిలిచియుందువు స్వామి! నీడలను తరులందు!

పడవలో బయనించి బన్నుగా నడుపుచును
ముందుగా బోయెదవు మురిపెములు జిందుచును!
నే వెనుక పడవలో నిను జేరగా లేక
పూమాల బడవైతు! బొలుపుగా నలలలో!

పయనించు చెన్నాళ్ల బరగ నీ విధముగా
ముందు వెనుకలు జరిగి కందు చెన్నాళ్ల యిటు?
అందాల చిత్రవేలు నందుకొని నా యాత్ర
సందియము లేక ప్రభు! సాఫల్యమును జేయి!

అంతులేనీ యాత్ర అదియేమి మాయయో!
చెంతజేరముగదా! చిరకాల పరిచితులము!